
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 12, ఫిబ్రవరి 2026 16 పేజీలు





సూర్యాపేట జిల్లాలో 79.90 శాతం, మిర్యాలగూడలో 77.44 శాతం, నల్లగొండ కార్పొరేషన్ లో 78.09 శాతం పోలింగ్ నమోదు

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్లు ,ఎస్పీలు

ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

వెబ్ కాస్టింగ్ అమలు

# పోలింగ్.. ప్రశాంతం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 17 మున్సిపాలిటీలు, నల్లగొండ కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. నల్లగొండ జిల్లాలో 162 వార్డులకు సూర్యాపేట జిల్లాలో 141 వార్డులకు పోలింగ్ నిర్వహించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగింది. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు నిరంతరము పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. వెబ్ కాస్టింగ్ అమలు చేశారు. సూర్యాపేట జిల్లాలో

2 లో..







2 లో..


# కన్నుల పండగగా స్వర్ణగిరి.. బ్రహ్మోత్సవాలు

రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీ

ఆధ్యాత్మిక జ్వాలలతో కళకళలాడుతున్న భూలోక వైకుంఠం

మూడవరోజు పోటెత్తిన భక్తులు

భూలోక వైకుంఠంగా ఖ్యాతిగాంచిన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి సమీపంలో గల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు మూడో రోజుకు చేరుకుని అపూర్వ వైభవాన్ని సంతరించుకున్నాయి.






2 లో..

# తీగ లాగితే కదులుతున్న డొంక..

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

జిల్లాలో ప్రముఖ పాలు సేకరణ సంస్థగా గుర్తింపు పొందిన మదర్ డెయిరీ ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. రైతుల సంక్షేమానికి తోడ్పడాల్సి న మదర్ డైరీ నిర్వాహకులు అందిన కాడికి దోచుకోవడానికి పావులు కదుపుతున్నారేతప్ప పాడి రైతుల శ్రేయస్సు ను గాలికి వదిలేస్తున్నారని ఆరోపణలు బలంగా

మదర్ డెయిరీపై ముసురుకుంటున్న మేఘాలు

70 కోట్ల బకాయిల భారం

సమగ్ర విచారణకు డైరెక్టర్ల డిమాండ్

రోజుకో మలుపు తిరుగుతున్న మదర్ డెయిరీ వ్యవహారాలు

పీకల లోతు కష్టాల్లో డెయిరీ

అక్రమాలపై నిగ్గు తేల్చాల్సిందేనని పట్టుబడుతున్న డైరెక్టర్లు

పాడి రైతులకు నిలిచిపోయిన తొమ్మిది బిల్లుల చెల్లింపులు

23 కోట్ల బిల్లులు పెండింగ్‌లో

నకిలీ బిల్లుల సృష్టింపు

లక్షల రూపాయల నిధులు స్వాహా

ఆవు పాలకు బదులు గేదపాలుగా బిల్లుల సృష్టింపులు

ఏసీబీ కి వెళ్లిన ఫిర్యాదులు

నేడో, రేపో రంగంలోకి దిగనున్న అధికారుల బృందం

# పోలింగ్ ప్రశాంతం

## మొదటి పేజీ తరువాయి..

372 పోలింగ్ కేంద్రాలు నల్లగొండ జిల్లాలో 475 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. వృద్ధులు, దివ్యాంగులు, యువతి యువకులు, మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటిసారిగా ఓటు హక్కు వచ్చినవారు కూడా ఓట్లు వేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఆంక్షలు విధించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పట్టణంలోని 14 వ వార్డులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని నిర్భయంగా ఓటు వేయాలని స్థానిక స్వపరిపాలనలో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అక్షర హై స్కూల్ లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు. కోదాడ మున్సిపాలిటీ పరిధి కొమరబండ, సాలార్జంగ్ పేట కాలనీ, బాలాజీ నగర్ వార్డుల్లో పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ నరసింహ సందర్శించారు. పోలింగ్ సరళిని పరిశీలించారు. అదేవిధంగా సూర్యాపేట మున్సిపాలిటీ కేంద్రంలో విద్యానగర్, శ్రీరామ్నగర్ కాలనీ వార్డుల్లో చివ్వెంల మండలం పరిధి కాసింపేట గ్రామంలో పోలింగ్ సెంటర్లను ఎస్పీ పరిశీలించారు. సూర్యాపేట పట్టణంలోని 25 వార్డులో స్వతంత్ర అభ్యర్థి కోడి శిరీష పోలింగ్ బూత్ ముందు ఆందోళన చేపట్టారు. తనను పోలీసులు లోనికి అనుమతించడం లేదని పలు పార్టీల అభ్యర్థులను అనుమతించారని ఆవేదన వ్యక్తం చేస్తూ పోలింగ్ బూత్ ముందు నిరసన వ్యక్తం చేశారు. హుజూర్ నగర్ లో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీ నరసింహ విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. నల్లగొండ కార్పొరేషన్ పరిధిలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి నల్లగొండలో 34 వార్డులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూర్యాపేటలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఆయా మున్సిపాలిటీల పరిధిలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నల్లగొండ కార్పొరేషన్ లో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేర అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కోదాడ పట్టణంలో 14వ వార్డులో రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ గెలుచుకుంటుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. నల్లగొండ జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలు, నల్లగొండ నగర కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎస్సార్ గార్డెన్ సమీపంలో ఉర్దూ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించి పోలింగ్ సరళి పరిశీలించారు. దివ్యాంగ ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రం సమీపంలో వీల్ చైర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బోయవాడ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. మహిళలు, పురుషులకు వేరువేరుగా క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు, సౌకర్యాలు కల్పించినట్లు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ అమలు చేశారు.

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ లో ఏర్పాటుచేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా నల్లగొండ కార్పొరేషన్, మిర్యాలగూడ, దేవరకొండ, నందికొండ, ఆలియా, చిట్యాల, చండూరు మున్సిపాలిటీలకు సంబంధించి వెబ్ కాస్టింగ్ పోలింగ్ సరళి పరిశీలించారు. ఎస్పీ శరచంద్ర పవర్ కూడా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, వీడియో రికార్డింగ్, డ్రోన్ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలు చేశారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డుల్లో 79. 24 శాతం పోలింగ్ నమోదయింది. మున్సిపాలిటీ పరిధిలో 13,746 మంది ఓటర్లు ఉండగా 5,142 మంది పురుషులు 5,750 మంది మహిళలు ఇతరులు ఒక్కరు మొత్తం10,893 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ పరిధిలో 10 వార్డుల్లో 11,370 మంది ఓటర్లు ఉండగా 10,406 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 5151, మహిళలు 5254 ఇతరులు ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 91.52 శాతం పోలింగ్ నమోదయింది. హాలియా మున్సిపాలిటీ పరిధిలో 11,696 మంది ఓటర్లు ఉండగా10,033 ఓట్లు పోలయ్యాయి. 85. 78 శాతం పోలింగ్ నమోదైంది. హుజూర్నగర్ మున్సిపాలిటీలో మొత్తం ఓటర్లు 23,926 మంది ఉన్నారు. 82. 88!! పోలింగ్ నమోదయింది. చిట్యాల మున్సిపాలిటీలో మొత్తం ఓటర్లు 12,118 మంది ఉండగా 10,649 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 87.88!! పోలింగ్ నమోదయింది. తిరుమలగిరి మున్సిపాలిటీలో 15,455 మంది ఓటర్లు ఉన్నారు. 6,760 మంది పురుషులు 6,896 మంది మహిళలు మొత్తం13656 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 88.36 శాతం పోలింగ్ నమోదయింది. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో 1,08,848 మంది ఓటర్లు ఉన్నారు. 86,403 ఓట్లు పోలయ్యాయి. 79.38 శాతం పోలింగ్ నమోదయింది. కోదాడ మున్సిపాలిటీ పరిధిలో 53,056 మంది ఓటర్లు ఉండగా 40,881 ఓట్లు పోలయ్యాయి. 77.05!! పోలింగ్ నమోదయింది.

సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో 2,19,972 మంది ఓటర్లు ఉన్నారు.1,75,759 ఓట్లు పోలయ్యాయి. జిల్లావ్యాప్తంగా 79.90 శాతం పోలింగ్ నమోదయింది. నల్లగొండ జిల్లా దేవరకొండ మున్సిపాలిటీలో 23,890 మంది ఓటర్లు ఉండగా 19126 ఓట్లు పోలయ్యాయి. 80.06 శాతం పోలింగ్ నమోదయింది. మిర్యాలగూడ మున్సిపాలిటీలో 93,020 మంది ఓటర్లు ఉండగా 72,036 ఓట్లు పోలయ్యాయి. 77.44!! పోలింగ్ నమోదయింది. నల్లగొండ కార్పొరేషన్ పరిధిలో 1,42,437 మంది ఓటర్లు ఉండగా 1,10,194 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 77.36 శాతం పోలింగ్ నమోదయింది.సూర్యాపేట, నల్లగొండ జిల్లాలో మున్సిపాలిటీల పరిధిలో స్వల్ప వివాదాలు మినహాయిస్తే పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. బ్యాలెట్ బాక్స్ లను పటిష్ట పోలీసు బందోబస్తు నడుమ స్ట్రాంగ్ రూములకు తరలించారు. ఈనెల 13న ఉదయం కౌంటింగ్ ప్రారంభం కానుంది. కౌంటింగ్ ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు.

# కన్నుల పండగగా స్వర్ణగిరి బ్రహ్మోత్సవాలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

భూలోక వైకుంఠంగా ఖ్యాతిగాంచిన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి సమీపంలో గల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు మూడో రోజుకు చేరుకుని అపూర్వ వైభవాన్ని సంతరించుకున్నాయి. కన్నుల పండుగలా సాగుతున్న ఈ మహోత్సవాల్లో రోజురోజుకు భక్తుల రద్దీ పెరుగుతోంది. జిల్లా నలుమూలలతో పాటు హైదరాబాద్, వరంగల్, నల్గొండ, సూర్యాపేట తదితర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివస్తుండటంతో ఆలయ పరిసరాలు జనసందోహంతో కిటకిటలాడుతున్నాయి. ఆధ్యాత్మిక తేజస్సుతో వెలిగిపోతున్న క్షేత్రంశ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళాశాసనములతో నిర్వహిస్తున్న నవాహ్నిక పంచకుండాత్మక యాగశాల కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రతి రోజు ఉదయం ఇష్టిహవనాలు, మధ్యాహ్నం విశేష పూజలు, సాయంత్రం వాహనసేవలు నిర్వహిస్తూ స్వామివారి దివ్య రూపాన్ని భక్తులకు అందిస్తున్నారు. వేదఘోషాలు, మంగళవాయిద్యాలు, అర్చకుల మంత్రోచ్చారణల మధ్య జరిగే కార్యక్రమాలు భక్తులను భక్తిరసంలో ముంచెత్తుతున్నాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ధర్మకర్తలు మానేపల్లి మురళీకృష్ణ ,గోపికృష్ణలు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. వాహనసేవల వైభవం , భక్తులకు దివ్యానుభూతి...ఫిబ్రవరి 10న సూర్యప్రభ, చంద్రప్రభ వాహనసేవలతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు, 11న కల్పవృక్ష వాహనసేవ, 12న సింహ వాహనసేవతో ఘనంగా కొనసాగుతున్నాయి. ప్రతి వాహనసేవకు ప్రత్యేక తాత్పర్యం ఉండటం విశేషం. సూర్యప్రభ వాహనం ,సౌభాగ్య, శాంతి సూచకం. కల్పవృక్ష వాహనం , కోరికల సాధనకు సంకేతంసింహ వాహనం ,ధర్మరక్షణ, శౌర్య ప్రతీక. ఫిబ్రవరి 13న జరిగే స్వామివారి కళ్యాణోత్సవం, గరుడ వాహనసేవకు భారీగా భక్తులు హాజరయ్యే అవకాశముందని అంచనా. 16న రథోత్సవం, 17న చక్రస్నానం, పుష్పయాగం, ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈసారి బ్రహ్మోత్సవాలకు గత ఏడాదితో పోలిస్తే అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయగా, పార్కింగ్ స్థలాలను విస్తరించారు. క్యూలైన్‌లలో తాగునీరు, చల్లని పానీయాలు, ప్రసాద పంపిణీ వంటి సదుపాయాలు కల్పించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో తాత్కాలిక వ్యాపారాలు పెరిగాయి. పూలు, ప్రసాదాలు, ధార్మిక వస్తువుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. హోటళ్లు, రవాణా రంగానికి కూడా ఆదాయం పెరిగినట్లు స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. దీంతో స్వర్ణగిరి ప్రాంతంలో ఆర్థిక చైతన్యం స్పష్టంగా కనిపిస్తోంది. స్వామివారి వాహనసేవలను ప్రత్యక్షంగా చూడడం అదృష్టంగా భావిస్తున్నాం. ఇక్కడి వాతావరణం భక్తిని మరింత పెంచుతోందని హైదరాబాద్ నుంచి వచ్చిన ఓ భక్తుడు తెలిపారు. కుటుంబ సమేతంగా దర్శనానికి వచ్చిన భక్తులు స్వామివారి అనుగ్రహం పొందిన ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృపా కటాక్షాలు సమస్త ప్రజలపై నిలవాలని భక్తులు ప్రార్థిస్తున్నారు.

# తీగ లాగితే కదులుతున్న డొంక..

## మొదటి పేజీ తరువాయి..

వినిపిస్తున్నాయి. మూతబడ్డ పాల సంఘాల కేంద్రాల నుంచి పాలు సేకరించినట్లు నకిలీ బిల్లులు సృష్టించి లక్షల రూపాయలు స్వాహా చేసిన అక్రమార్కులపై ఆలస్యమైన కొరడా జలపించడంతో అసలు బాగోతం బట్టబయలు అయింది. గతంలో యాదాద్రి జిల్లా కేంద్రం లో ఆవు పాలకు బదులు గేద పాలు సేకరించినట్లు తప్పుడు బిల్లులు సృష్టించి లక్షల రూపాయలు స్వాహా చేస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులకు అడ్డంగా దొరికిపోయి ఐదుగురు అధికారులు సస్పెన్షన్ వేటుకు గురైన సంఘటన మరొక ముందే ఇదే జిల్లా కేంద్రంలో ఏకంగా కేంద్రాలకు పాలు తేకపోయినా తెచ్చినట్లు బోగస్ బిల్లులు సృష్టించి లక్షల రూపాయలను దిగమింగిన అవకతవకలు వెలుగులోకి రావడంతో మదర్ డెయిరీ ని కుదిపేస్తుంది . డైరీలో చోటు చేసుకున్న అక్రమాలపై ఇప్పటికే ఏసిబికు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు వెళ్లినట్లు తెలుస్తుంది. నేడో, రేపో ఏసిబి ఉన్నతాధికారులు రంగంలోకి దిగి అక్రమార్కుల చిత్త విప్పేందుకు సన్నద్ధమవుతున్నట్లు విశ్వాసంగా తెలిసింది. ఇదిలా ఉండగాతీగ లాగితేడొంక కదులుతున్నట్టుగా ఒక్కొక్క ఆర్థిక లోపం వెలుగులోకి వస్తుండటంతో వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. సంస్థపై పేరుకుపోయిన అప్పులు, రైతులకు చెల్లించని బిల్లులు, నిర్వహణలో లోపాలు కలిసి డెయిరీ భవిష్యత్తుపై అనిశ్చితిని నెలకొల్పు తున్నాయి.

### రూ.70 కోట్ల బకాయిల భారంతో కుదేలైన డెయిరీ...

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం డెయిరీపై సుమారు రూ.70 కోట్ల మేర బకాయిలు ఉన్నాయి. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల అప్పులు, సరఫరాదారులకు చెల్లించాల్సిన బిల్లులు కలిపి ఈ మొత్తం పెరిగినట్లు తెలుస్తోంది. అప్పుల చెల్లింపులలో ఆలస్యం జరగడంతో సంస్థపై ఆర్థిక ఒత్తిడి మరింత పెరిగింది.

### ఏడాదికి రూ.5 కోట్ల వడ్డీ భారం...

తీసుకున్న రుణాలపై ఏటా సుమారు రూ.5 కోట్ల వరకు వడ్డీ చెల్లించాల్సి వస్తోందని అధికారులు చెబుతున్నారు. ఆదాయానికి మించి వడ్డీ భారం పెరగడంతో కార్యకలాపాల నిర్వహణ కష్టసాధ్యంగా మారింది. పాలు సేకరణ, ప్రాసెసింగ్, రవాణా వంటి ఖర్చులు కూడా పెరుగుతుండటంతో ఆర్థిక సమతౌల్యం దెబ్బతింది.

### రైతులకు తొమ్మిది బిల్లులు నిలిచివేత...

డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న వేలాది పాడి రైతులకు వరుసగా తొమ్మిది బిల్లుల చెల్లింపులు నిలిచిపోయాయి. మొత్తం రూ.23 కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. చిన్న, సన్నకారు రైతులు డెయిరీపై ఆధారపడుతూ జీవనం సాగిస్తున్నారు. బిల్లులు రాకపోవడంతో పశువుల మేత కొనుగోలు, ఔషధాల ఖర్చులు, కుటుంబ అవసరాలు తీర్చుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### నిర్వహణలో లోపాలపై ఆరోపణలు...

డెయిరీ నిర్వహణలో పారదర్శకత లోపించిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖర్చుల వివరాలు స్పష్టంగా వెల్లడించకపోవడం, అప్పుల మంజూరులో సమగ్ర చర్చ జరగకపోవడం, లావాదేవీలపై పూర్తి వివరాలు అందించకపోవడం వంటి అంశాలు వివాదానికి దారితీశాయి. కొందరు డైరెక్టర్లు సమావేశాల్లో ప్రశ్నలు లేవనెత్తినట్లు తెలిసింది.

### సమగ్ర ఆడిట్‌కు డిమాండ్...

సంస్థ ఆర్థిక లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని డైరెక్టర్లు పట్టుబడుతున్నారు. గత మూడేళ్ల లెక్కలు, రుణాల వినియోగం, ఖర్చుల విధానం తదితర అంశాలను పూర్తిగా పరిశీలించాలని వారు కోరుతున్నారు. అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేస్తున్నారు.

### పాల సరఫరాపై ప్రభావం?...

రైతుల బకాయిలు చెల్లించకపోతే పాల సరఫరాపై ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొందరు రైతులు ఇప్పటికే ప్రత్యామ్నాయ మార్కెట్లను ఆశ్రయించే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇది కొనసాగితే డెయిరీ ఉత్పత్తి, సరఫరా వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉంది.

### ప్రభుత్వ జోక్యం అవసరం...

పరిస్థితి దృష్ట్యా సంబంధిత శాఖలు జోక్యం చేసుకుని ఆర్థిక పరిస్థితిపై సమగ్ర సమీక్ష చేయాలని రైతులు, పాల సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. బకాయిల చెల్లింపులకు తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు సంస్థ పునరుద్ధరణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచిస్తున్నారు. మొత్తంగా మదర్ డెయిరీ వ్యవహారం జిల్లాలో తీవ్ర చర్చకు దారి తీసింది. అప్పుల భారం, రైతుల పెండింగ్ బిల్లులు, నిర్వహణపై ఆరోపణలు, కలిసి డెయిరీ భవిష్యత్తుపై ప్రశ్నార్థక పరిస్థితిని సృష్టించాయి. సమగ్ర విచారణ, పారదర్శక చర్యలే ఇప్పుడు సంస్థకు ఊరటనివ్వగలవని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# నేడే ముయ్యాలమ్మ తల్లి జాతర

## గొంది వంశీయుల ఇలావేల్పు ముయ్యాలమ్మ తల్లి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెద్ద పండుగ

**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర నాగారం గ్రామంలో మేడారం సమ్మక్క తల్లి మేన కోడలైన శ్రీ ముయ్యాలమ్మ తల్లి జాతర నేటి నుండి ప్రారంభం కానుంది.గత 80 సంవత్సరాల నుండి గొంది వంశీయులు ప్రతి రెండేళ్లకోసారి వచ్చే పెద్ద జాతరను గొంది వంశీయుల కుటుంబాలు,కుల పెద్దలు అంతా ఏకమై వారి కుల దైవమైన ముయ్యాలమ్మ జాతరను పసర గ్రామంలో ఎంతో ఘనంగా గొంది వంశీయులు అంగరంగ వైభవంగా జాతరను జరుపుకుంటారు. పసర గ్రామంలో నివసిస్తున్న గొంది వంశీయుల అందరూ కలిసి వారి ఇలవేల్పు అయిన ముయ్యాలమ్మ తల్లి జాతరను గొంది నరసయ్య, ముద్దబోయిన రాము,గొంది రామచందర్,పాయం నారాయణ, మడి సాయిబాబా, గొంది రాజు,కుల పెద్దమనిషి గొంది రామచందర్లు, గొంది పొమ్మయ్య,గొంది ఎర్ర ముయన్న,గొంది కిరణ్,గొంది రాజేష్ ఈ ముఖ్యమైన కుటుంబాల ఆధ్వర్యంలో జాతరను నిర్వహిస్తుంటారు. మీడియాతో ముయ్యాలమ్మ జాతర గొంది వంశీయుల కుల పెద్దమనిషి గొంది రామచందర్ మాట్లాడుతూ, గురువారం ఉదయం వనం తెచ్చే కార్యక్రమం,సాయంత్రం



గుట్ట నుండి అమ్మవారిని తీసుకొని వచ్చి గద్దెపై ప్రతిష్ఠింపజేయడం జరుగుతుందని,13 శుక్రవారం తల్లికి మొక్కులు చెల్లించే కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు.తిరిగి14 న శనివారం తల్లిని వన ప్రవేశం చేయడం జరుగుతుందని వివరించినారు. ముయ్యాలమ్మ జాతర జరిగే సమయాన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన మండల ప్రజల్ని కోరినారు.ఈ కార్యక్రమంలో గొంది వంశీయులు,కుల పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికశాఖ ఐఎన్ టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పడమటింటి శ్రీనివాస్

మంగపేట ఫిబ్రవరి11, ప్రభాతవార్త.



మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన పడమటింటి

శ్రీనివాస్ ని ఐ ఎన్ టీ యూ సీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచనల మేరకు, ఐఎన్ టీ యూసీ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన బుధవారం మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన బిల్ట్ కార్మికుడు పడమటింటి శ్రీనివాస్ ను బిల్ట్ ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన పడమటిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ,యూనియన్,కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాకు ఈ పదవి వచ్చేందుకు కృషి చేసిన రాష్ట్ర పంచాయతీ రాజ్,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ, జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్, ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర పంచాయతి రాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది నర్సింహారావు, నిమ్మల రాంబాబు,మేడిపల్లి వెంకటేశ్వర్లు,గోపు మధుకర్ రెడ్డి,గూడూరు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




# సార్వత్రిక సమ్మెలో పాల్గొని కార్మిక హక్కులు కాపాడుకోవాలి

గరిడేపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల తో కార్మికుల సాధారణ హక్కుల ను కాపాడుకోవాలని సీఐటీయూ అనుబంధం సంస్థ భవన నిర్మాణ కార్మిక సంఘ గరిడేపల్లి మండల అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు కోరారు. బుధవారం మండలంలోని తాళ్ల మల్కాపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలోని మోడి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాయటమే కాక రాష్ట్ర హక్కులను హరిస్తూ చట్టాలను చేసిందని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలతో పాటు, భవన నిర్మాణ కార్మికుల 1996 కేంద్ర చట్టం, 1979 అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టాలను రద్దు చేసిందన్నారు . వి.బి. జి. రామ్ చట్టం, జాతీయ విత్తన బిల్లు ,విద్యుత్ సవరణ బిల్లు,1996 చట్ట రక్షణకై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు, వ్యవసాయ సంఘాలు, తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు ఈనెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని వారు కోరారు. సమ్మెలో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాతికింది గురుస్వామి. శాంతి. నీలిమ. ఈరమ్మ. సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కోడి శ్రీనివాసులు



**చండూరు,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో చండూరు మున్సిపల్ 06 వార్డు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ కోడి శ్రీనివాసులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఆయన వెంట కోడి అరుణ,కోడి శృతి,కోడి ప్రీతి ఉన్నారు.

# మల్లంపల్లి టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బత్తినీ సునీల్ ఎన్నిక

మల్లంపల్లి, ప్రభాతవార్త:



మల్లంపల్లి మండల కేంద్రం లో సమ్మక్క-సారక్క టిప్పర్ అసోసియేషన్ సంఘం సభ్యుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో మండల టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బత్తినీ సునీల్‌ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అదే విధంగా ఉపాధ్యక్షుడిగా గుగులోతు శ్రీనివాస్ నాయక్, ట్రెజరీగా కుక్కల సంపత్, ప్రధాన కార్యదర్శిగా సముద్రాల బాలరాజును సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ టిప్పర్ డ్రైవర్లు, యజమానుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. సంఘాన్ని బలోపేతం చేసి సభ్యుల సంక్షేమం కోసం కార్యాచరణ చేపడతామని హామీ ఇచ్చారు. సమావేశంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

## బ్యాలెట్ బాక్స్ లకు భద్రతగా సాయుధ బలగాలు

## స్ట్రాంగ్ రూమ్ భద్రతను స్వయంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**ములుగు ప్రభాతవార్త:** ములుగు జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ అధికారి కేకన్ సుధీర్ రామనాథ్ ఐపిఎస్ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. స్వయంగా ములుగు పట్టణంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను భౌతికంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, ప్రతి కేంద్రాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి, ఓటర్లు భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నారు. ఓటింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించడానికి రూట్ మొబైల్ పార్టీలు మరియు ఆర్మ్డ్ ఎస్కార్ట్ బలగాలను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. స్ట్రాంగ్ రూమ్ ప్రాంగణంలో ముఖ్య ప్రాంతాల్లో సాయుధ గార్డులు, రూఫ్‌టాప్ ఆర్మ్డ్ పార్టీలు నియమించి 24 గంటల ఓట్ల లెక్కింపు వరకు పహారా ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమగ్ర భద్రతా చర్యల ఫలితంగా ములుగు మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా, శాంతియుత వాతావరణంలో పూర్తయ్యాయి అని అన్నారు.


**IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE-CUM-FAMILY COURT ; AT MALKAJGIRI**
**O.S.NO. 83 / 2018**

Between:-
**Plaintiffs Sagi Suryanarayana Raju & others ...Plaintiffs**
And
**V. Venkatesham & Others ...Defendants**

To
**1. Vasagoni Venktesham,** S/o Late Srinivas, R/o H.No. 3-8-116, Dhobiwada, Bhongir, Nalgonda District, T.S. (Defendant No. 1)
**2. Smt. Vasagoni Lalitha,** W/o Late Chandra Sheker, R/o H.No. 2-46, Nagireddypalli, Bhongir, Nalgonda District, T.S. (Defendant No. 2)
**3. Smt. Vasagoni Sithara,** W/o Late V. Mallesh, R/o H.No. 1-3-219/1, Vidya Nagar, Bhongir, Nalgonda District, T.S. (Defendant No. 3)
**4. Vasagoni Manikumar,** S/o Late Srinivas, R/o H. No. 3-8-116, Kamuni Kantha, Bhongir, Nalgonda District, T.S. (Defendant No. 4)
**5. Vasagoni Anjaneyulu,** S/o Late Srinivas R/o H.No. 3-8-116, Kamuni Kantha, Bhongir, Nalgonda District, T.S. (Defendant No. 6)
**6. Vasagoni Swamy,** S/o Late Srinivas R/o H. No. 3-8-116, Kamuni Kantha, Bhongir, Nalgonda District, T.S. (Defendant No. 7)
[Defendant No.I to 7 are represented by their regd GPA Holder M/s OTIS Infra Developers, Partnership firm Office at 5-3-125, Main Road, Yapral Village, Malkajgiri Mandal, R.R. District represented by its by its partners N. Sanjeeva Rao, T.Srinivas Reddy and T.Linga Rao vide Registered. GPA NO.6252/2015 and 6253/215 22.07.2015]
**7. Sri N. Jerome, S/o N. Philiph,** R/o H. No. 3-80, Dhannaram (B), Dichpally (M), Nizamabad District - 503230 (Defendant No. 9)
**8. Pothi Reddy Gopal Reddy,** S/o Ranga Reddy, R/o H.No.1-8-69/3, Plot No. 16, R.K. Nagar, Temple Alwal, Secunderabad-500010 (Defendant No. 10)

Take notice that the above-named plaintiffs filed suit against you for Cancellation of the Registered Sale Deed. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on **11.03.2026 at 10.30 AM.** Take notice that in default of your appearance the suit will be heard and decided in your absence.

By order of the Court.
**Sd/- V. SETHU MADHAVA RAO, V. DYUMANI, Advocates**
3-5-873/A-407 Mathrusri Apts., Hyderguda, Hyd-29, **Cell No. 9393009284, 9440933075**
**Counsel for the Plaintiff**


# ఖాతాదారులు వెంటనే కేవైసీ చేయించుకోవాలి

## ... బ్రాంచ్ మేనేజర్ చింత సందీప్

**కొండమల్లేపల్లి,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** బ్యాంకు ఖాతాదారులందరూ విధిగా తమ బ్యాంకు ఖాతాలను వెంటనే కేవైసీ చేయించుకోవాలని కొండమల్లేపల్లి ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ చింత సందీప్ ఖాతాదారులకు సూచించారు. బుధవారం మండలంలోని చింతకుంట్ల గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశానుసారం విడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎస్‌బిఐ, సిబిఐ బ్యాంకు ఖాతాదారులకు నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా బ్యాంకులు ఖాతాదారులకు అందిస్తున్న వివిధ రకాల రుణాల సేవలు గురించి మేనేజర్ వివరించారు. రుణాలు తీసుకున్న ఖాతాదారులు సకాలంలో వాయిదా నగదు చెల్లించి బ్యాంకుల,ఖాతాదారుల ఉన్నతికి తోడ్పడాలని తెలిపారు. సమావేశంలో సర్పంచ్ కావట్టి వెంకటేశ్వర్లు ఏరియా మేనేజర్ డి.బాలకృష్ణ, విడ్స్ స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్ అంకులమ్మ, సిఎస్‌పి నిర్వాహకులు రాము, జవహర్‌లాల్, అరవింద్, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.నిర్వాహకులు రాము, జవహర్‌లాల్, అరవింద్, నాగమణి, పాల్గొన్నారు.



# కనకదుర్గమ్మ జాతరకు వేళాయె



**చిలుకూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవా**

చ్లిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో నేటి నుంచి కనకదుర్గమ్మ జాతర నిర్వహించనున్నారు. ఈరోజు నుండి మూడు రోజులపాటు జరిగే జాతరను వైభవంగా జరిపేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు, జాతరలో భాగంగా ఈరోజు సాయంత్రం గ్రామస్తులు ప్రభ పనులను ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకెళ్తారు, శుక్రవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కోలాట ప్రదర్శనలు ఉంటాయి అదే రోజు సాయంత్రం ఆలయం వద్ద ఉన్న ప్రభ బండ్లను ఇండ్లకు తీసుకెళ్తారు. వివిధ పార్టీల ఆధ్వర్యంలో : కనకదుర్గమ్మ జాతర సందర్భంగా ప్రతి ఏడాది బేతవోలు గ్రామంలో వివిధ పార్టీల నాయకులు వారికి కేటాయించిన ప్రదేశాలలో కోలాటాలు లైటింగ్ ప్రభలు ఏర్పాటు చేస్తారు, కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలుగా వేరువేరుగా కార్యక్రమాలు నట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీలో సర్పంచ్ వట్టికూటి నాగయ్య వర్గం ఉదయం రాష్ట్రస్థాయి, ఎద్దుల పందాలు రాత్రి మ్యూజికల్ లైటింగ్ ఆర్కెస్ట్రాతో పాటల కార్యక్రమాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. మరో వర్గం ఉదయం కోలాటాలు రాత్రి లైటింగ్ ప్రభలను ఏర్పాటు చేస్తున్నారు. బిజెపి, బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, పార్టీల ఆధ్వర్యంలో కోలాటాలు రాత్రి లైటింగ్ ప్రభలు సంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు మొత్తం లైటింగ్ ప్రభల ఏర్పాటుకు పార్టీల నాయకులు సిద్ధం చేసుకున్నారు. 60 మంది బైండోవర్: కనకదుర్గమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా గ్రామంలోని వివిధ పార్టీల తదితర పార్టీల నుంచి 60 మందికి పైగా కోదాడ ఆర్డిఓ కార్యాలయంలో బైండోవా చేశారు. నిబంధనలకు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చిలుకూరు ఎస్ ఐ హనుమాన్ నాయక్ తెలిపారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.




## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్........ 77 ఓటింగ్ నమోదు.



**కోదాడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**

బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికలు పట్టణంలో ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలో మొత్తం 35 వార్డులు ఉండగా మూడు వార్డులు ఏకగ్రీవం కాగా 32 వార్డులకు ఎన్నికలు నిర్వహించబడినాయి. 32 వార్డులకు బుధవారం జరిగిన ఎన్నిక శాంతంగా పూర్తయినట్లు అధికారులు తెలిపారు. 32 వార్డులలో మొత్తం 53056 ఓటర్లు ఉండగా వారిలో 40, 881 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు పట్టణ మొత్తంలో 77 ఓటింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. కోదాడ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, సిఐ శివశంకర్ ల ఆధ్వర్యంలో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు కృషి చేశారు. కాగా తెలంగాణ పౌరసరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మాత్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డిలు పట్టణంలోని 14వ వార్డులో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఇరుముడి కట్టుకొని శ్రీశైలం కు బయలుదేరిన శివ స్వాములు



**తుర్కపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలోని శివమాల స్వాములు మండల కాల శివ దీక్షను పూర్తిచేసుకుని బుధవారం ఇరుముడి కట్టుకొని శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దర్శనానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు కట్కూరి వెంకటేశం ,గడ్డమీది రమేష్, గడ్డమీది నర్సింగరావు, వల్లపు అశోక్, గంగాధారి నరసింహులు, గంగరబోయిన శివ, అరిగే శేఖర్ ,ఎర్ర నవీన్, గంట భాస్కర్, గంగాధరి పవన్, బండారి ఈశ్వర్ సాయి పాల్గొన్నారు

## ఎస్సై సురేష్ రెడ్డి ని సస్పెండ్ చేయమని కమిషన్లు ఆదేశించిన అధికారుల నిర్లక్ష్యం



**చిలుకూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవా**

చ్లిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయమని కమిషన్లు ఆదేశించిన అధికారులు నిర్లక్ష్యం వహించడం లో అంతర్యం ఏమిటని ఎమ్మెస్ ఎఫ్ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు పేర్కొన్నారు. మండలంలోని రామాపురం గ్రామంలో జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు, కర్ల రాజేష్ మృతికి ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్ ఐ సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజేష్ మరణించి రెండు నెలలు దాటుతున్న నిందితులను శిక్షించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. 19వ తేదీన చిలుకూరులో నిర్వహించే కర్ల రాజేష్ సంతాప సభ కు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. గిద్దె రాంబాబు మాదిగ, ఆలేటి మణికంఠ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాతంగి వీరస్వామి భగత్, అశోక్, వెంకటేష్, ప్రశాంత్, రాజేష్, బన్నీ శివ తదితరులు పాల్గొన్నారు

## సంతాపం తెలిపిన నాయకులు, అధికారులు



**నడిగూడెం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

:మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన కాంపాటి సాయిలు(49)బుధవారం అనారోగ్యంతో కన్నుమూశారు.ఆయన మోతె మండల రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ అసిస్టెంట్గా పనిచేస్తూ బాధ్యతాయుతంగా సేవలందిస్తున్నారు.కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సాయిలు పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే రెవెన్యూ శాఖ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.సాయిలు మృతి పట్లరెవెన్యూసిబ్బంది,గ్రామ సర్పంచ్ వెంపటి రామారావు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతి పట్ల పలువురు అధికారులు సంతాపం తెలిపారు.

## సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని ప్రచారం

**నడిగూడెం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**

నేడు దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న, షేక్ సుభాని కోరారు. కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికుల హక్కులను కాలరాసే చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ మేరకు మండలంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు, పోస్టర్లను ఆవిష్కరించారు. మండలంలోని పలు గ్రామాలలో కార్మికులను కలిసి సమ్మెలో పాల్గొనాలని కోరారు.

## నోడల్ అధికారుల నియామకం

**నడిగూడెం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో అమలు చేస్తున్న పీఎం శ్రీ పాఠశాలల విధానం అమలు తీరు గురించి క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వము సంయుక్త కార్యదర్శి స్థాయి అధికారులతో ప్రత్యేక నోడల్ అధికారులను నియమించింది. ఉమ్మడి నల్గొండ జిల్లాకు కమలేష్ కుమార్ మిశ్రా నోడల్ అధికారిగా నియమించారు. పీఎం శ్రీ పథకం కింద అమలు చేస్తున్న కార్యక్రమాలను అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించనున్నారు. గత సంవత్సరం డిసెంబర్ 31న ఈ పథకం అమలు తీరుపై ప్రగతి మీటింగ్ లో సమీక్షించిన ప్రధాని మోడీ కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖల్లో సంయుక్త కార్యదర్శి హోదాలో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారులను నోడల్ అధికారులుగా నియమించి క్షేత్రస్థాయిలో పాఠశాలలను పరిశీలించాలని ఆదేశించారు. దీంతో రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాలో పథకం అమలు గురించి నోడల్ అధికారులు పరిశీలించనున్నారు. ఈ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కార్యక్రమాల అమలుకు ప్రభుత్వము నిధులు కూడా మంజూరు చేస్తుండడంతో ఏ మేరకు ఖర్చు చేస్తున్నారు, క్షేత్రస్థాయిలో అమలు జరుగుతున్నాయా తదితర అంశాలను అధికారులు పరిశీలించనున్నారు.

## రహదారి మరమ్మతులు

**నడిగూడెం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**

మండలంలోని వల్లాపురం సమీపంలో శ్రీ బాల కోటేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలను ఈనెల 15న ఘనంగా నిర్వహించనున్నారు జాతర కూడా పెద్ద ఎత్తున జరుగుతుంది. చుట్టుపక్కల మండలాల నుండి భక్తులు జాతరకు అధిక సంఖ్యలో తరలివస్తారు. ఈ క్రమంలో రహదారి మరమ్మతు పనులు చేపట్టారు. సర్పంచ్ కేసగాని సరిత పనులను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు రహదారి మరమ్మతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 14న అమరవీరుల స్మారక సభను జయప్రదం చేయాలి

**మునగాల ,ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జి రామ్ జి చట్టాన్ని తీసుకురావడాని సిపిఎం పార్టీవ్యతిరేకిస్తున్నామని అ పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. నరసింహులగూడెం, జగన్నాధపురం,కలకోవా, గ్రామాలలో జరిగిన సమావేశాల్లో మాట్లాడుతూ ఈ నెల 14 న జగన్నాధపురం లో అమరవీరుల స్మారక సభ జరుగుతుందని ఈ సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరవుతున్నారన్నారు. కేంద్రం లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్ముకుంటుందన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా జె విజయలక్ష్మి, మండల కమిటీ సభ్యులు వీరబోయిన వెంకన్న, వి బ్రహ్మం, జె కొండారెడ్డి, ఎం వెంకటాద్రి, గురవయ్య, పార్టీ శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నందికొండ మున్సి'పోల్స్'

**బూత్ లను పరిశీలించిన నల్గొండ డిసిఆర్బి డిఎస్పి రవి..**

**పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసుల బందోబస్తు..**

**నందికొండలో 59శాతం పోలింగ్ నమోదు**

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 11**





నందికొండ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలో మొత్తం 12 వార్డుల్లో 24 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఈ పోలింగ్‌లో 12వార్డుల్లో మొత్తం 13,521 మంది ఓటర్లు ఉండగా 8069(59శాతం)మంది మాత్రమే ఓటర్లు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గతంలో కంటే ఈసారి ఎన్నికల్లో తక్కువ శాతం ఓటు నమోదు అయ్యాయి.!!నందికొండ మున్సిపాలిటీ లోని బూత్ లను నల్గొండ. జిల్లా కలెక్టర్.. బి చంద్రశేఖర్. డిసిఆర్బి డిఎస్పి రవి పరిశీలించారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, పార్టీలతో పాటు ఇండిపెడెంట్ అభ్యర్థులతో కలిపి మొత్తం 37 మంది బరిలో నిలిచారు. బరిలో నిలిచిన అభ్యర్థుల గెలుపుకోసం ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సహాం చూపారు. ఉదయం నుండి ఎన్నికలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.పలు వార్డుల్లో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు మొదటి సమయంలోనే ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఓటు హక్కు వినియోగించుకున్న జానారెడ్డి కుటుంబ సభ్యులునందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన బూత్ లో కాంగ్రెస్ మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి, కుమారులు నల్గొండ ఎంపీ రఘువీర్, రెడ్డి ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పరిశీలించిన ఎమ్మెల్యే

**తిరుమలగిరి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికల సందర్భంగా 7వ వార్డు పోలింగ్ కేంద్రం వద్ద రాజకీయ వేడి నెలకొంది. పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షి ంచారు భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు వేరువేరుగా విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందినా బీఆర్ఎస్ వారికి అహంకారం తగ్గలేదని విమర్శించారు. తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని, 15 వార్డుల్లో 15 వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వారు వ్యక్తం చేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ ఏడవ వార్డు అభ్యర్థి భక్తుల శ్రీనివాస్ హీరో నాయక్ దుప్పిల్లి అబ్బాస్ దల్వాయి శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ హాలులో ఎలక్ట్రానిక్ పరికరాలకు పూర్తి నిషేధం

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:**

**జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

జిల్లాలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని కౌంటింగ్ కేంద్రాలలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.కౌంటింగ్ హాళ్లలోకి మొబైల్ ఫోన్లు, కెమెరాలు, స్మార్ట్ వాచీలు, బ్లూటూత్ పరికరాలు సహా ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా నిషేధించబడినట్లు స్పష్టం చేశారు. కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థుల ఏజెంట్లు, ఇతర అనుమతిపత్రం కలిగిన వ్యక్తులు ఎవరూ ఈ నిబంధనలను ఉల్లంఘించరాదని కఠినంగా ఆదేశించారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు, ప్రవేశ ద్వారాల వద్ద మెటల్ డిటెక్టర్లు, చెకింగ్ పాయింట్లు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించిన తరువాత మాత్రమే లోనికి అనుమతిస్తామని తెలిపారు. ప్రతి వ్యక్తి గుర్తింపు కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎన్నికల చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కౌంటింగ్ ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఏజెంట్లు మరియు సిబ్బంది అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# గాయాలతో కనిపించిన దివ్యాంగ బాలుడుచేరదీసి జిల్లా బాల రక్షక సంక్షేమ శాఖ అధికారులకు లో అప్పగింత




**బీబీనగర్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:**

మండలంలోని కొండమడుగు మెట్టు వద్ద బుధవారం గాయాలతో ఉన్న దివ్యాంగ బాలుడిని గ్రామస్తులు గమనించారు. బిక్కు బిక్కు మంటూ సహాయం కోసం ఎదురుచూస్తున్నట్టుగా కనిపించిన దివ్యాంగ బాలుడిని స్థితిని గమనించిన గ్రామ యువకులు ఉపసర్పంచ్ అరిగే శ్రీధర్ కు సమాచారం ఇచ్చారు. తక్షణమే స్పందించిన ఉపసర్పంచ్ శ్రీధర్ తన తోటి వార్డు సభ్యులతో కలిసి బాలుడున్న స్థలానికి చేరుకొని బాలుడి పరిస్థితిని గమనించారు. ఆ బాలుడికి స్నానం చేయించి నూతన వస్త్రాలు వేసి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రావణ్ కుమార్ చే వైద్యం చేయించారు. ఆ బాలుడిని వివరాలు అడిగే ప్రయత్నం చేయగా తొత్తరత్తరగా మాట్లాడుతూ తన పేరు ఆర్యన్ అని తన తండ్రి పేరు జోసెఫ్ ఊరు పేరు అడగగా బా..బా అంటుండగా బాల్ నగర అని అనగా అవును అన్నట్టుగా తల ఊపాడు. ఎవరు నిన్ను కొట్టారని అడగగా తండ్రి జోసఫ్ కొట్టి ఇక్కడ వదిలి వేసినట్లుగా చెబుతున్నట్లు ఉప సర్పంచ్ శ్రీధర్ తెలిపారు. బాలుడికి ఆహారాన్ని అందించి ఐసిడిఎస్ జిల్లా బాల రక్షక సంక్షేమ శాఖ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి భాను, వీరేష్, వార్డు సభ్యులు కనక బోయిన కిషోర్, కడెం అశోక్, మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్ గౌడ్ బాల బోయిన సురేష్ బాల్ రాజ్ చంద్ర ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# హాలియాలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపాలిటీ ఎన్నికలు

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11:**

హాలియా మున్సిపాలిటీకి బుధవారం నిర్వహించిన ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి. మున్సిపాలిటీలో 85.64!! పోలింగ్ నమోదు అయింది. 11,696 మంది ఓటర్లకు గాను 10,033 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 11వ వార్డులో అత్యధికంగా 91.17!! పోలింగ్ నమోదు కాక అత్యల్పంగా 8 వ వార్డులో 80.77!! పోలింగ్ నమోదు అయింది. హాలియా మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను ఒక వార్డు ఏకగ్రీవం కాగా 11 వార్డులకు 22 పోలింగ్ స్టేషన్లో వేర్వేరు ప్రాంతాల్లో ఆయా ఓటర్ల వార్డులకు దగ్గరగా ఉన్న కేంద్రాలను ఎంపిక చేసి పోలింగ్ నిర్వహించడంతో ఓటర్లు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎక్కువ సమయం వేచి ఉండకుండా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్ల సౌకర్యార్థం ఆటోలను కూడా ఏర్పాటు చేశారు. కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి, స్వతంత్రులు ఎవరికి వారు పోలింగ్ కేంద్రాలకు సమీపంలో టెంట్లు ఏర్పాటు చేసుకొని ఓటర్లను మరో మారు మాకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నిర్మల స్కూల్లో ఏర్పాటు చేసిన ఐదవ వార్డు పోలింగ్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఆయా పోటీ చేసిన అభ్యర్థులు ఓటర్లు ఫలితాలపై ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారు. బ్యాలెట్ బాక్సును ఎన్నికల అధికారులు పోలీసు బందోబస్తుతో మిర్యాలగూడలోని అవంతిపురం మార్కెట్ యార్డ్ లోని స్ట్రాంగ్ రూమ్ కు తరలించారు. ఈనెల 13వ తేదీన ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభించనున్నారు.

**పోలింగ్ కేంద్రంలో వసతులపై కలెక్టర్ ఆరా:**

నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ బుధవారం హాలియా మున్సిపాలిటీలో ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వసతులు దివ్యాంగులు ఓటు వేయడానికి కల్పించిన సౌకర్యం ఆరోగ్య సిబ్బంది తదితర వాటి గురించి సహా ఎన్నికల అధికారి శ్రీనివాస్ రెడ్డిని ఆరా తీశారు. వారే స్వయంగా అక్కడికి వెళ్లి పరిశీలించారు. హాలియా మున్సిపల్ లో వార్డుల వారీగా పోలింగ్ నమోదు ఇలాఒకటో వార్డులో 990 మందికి 874 మంది, 2వ రెండో వార్డులో 1110 మందికి 951 మంది, మూడో వార్డులో 1052 మందికి 847 మంది, నాలుగో వార్డులో 1041 మందికి 902, ఐదో వార్డులో 10 14 మందికి 853, ఆరో వార్డులో 1078 మందికి 916, ఏడో వార్డులో 1089 మందికి 930, 8వ వార్డులో 1003 మందికి 810, 9 వార్డులో 1100 మందికి 963, 11 వార్డులో 1077 మందికి 982, 12 వార్డులో 1142 మందికి 1005 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.




# కేంద్రం ముందు మౌనం ఎందుకు

**బండి పై రేఖ ఫైర్**

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 11 (ప్రభాత వార్త):**



రిటైర్డ్ ఉద్యోగుల డీఏలు, పీఆర్సీ బకాయిల పేరుతో బండి సంజయ్ చేస్తున్న దీక్షలు పూర్తిగా రాజకీయ నాటకమే అని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి మండిపడ్డారు. తెలంగాణకు రావాల్సిన నిధులు అడ్డుకుంటున్న కేంద్రంపై బీజేపీ ఒక్క ప్రశ్న కూడా చేయలేకపోవడం, రాష్ట్రానికే ఆరోపణలు చేయడం ద్వంద్వ వైఖరి అని ఆమె నిలదీశారు. గత తొమ్మిదేళ్లలో ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఆందోళనలు చేసినప్పుడు బండి సంజయ్ ఎక్కడున్నారని రేఖ ప్రశ్నించారు. అలాగే ఎంపీగా ఆయన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ప్లాంట్, మెట్రో రెండో దశ వంటి కీలక ప్రాజెక్టులపై సాధించిన పురోగతేంటో చెప్పాలని సవాల్ విసిరారు.భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం వల్ల రైతులకు తలెత్తిన ముప్పుపై బీజేపీ నేతలు నోరు మెదపకపోవడం వారి అసలైన వైఖరి అని రేఖ ఎద్దేవా చేశారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, ..500 గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ విస్తరణ, సన్నబియ్యం, ఇళ్ళ పథకాలతో ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి అందిస్తున్నందున బీజేపీ అసహనంతో అబద్ధాల ప్రచారం చేస్తోందని పేర్కొన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి దీక్షలు కాదు – ఢిల్లీ వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తేవాలి అని డా. రేఖ బోయలపల్లి స్పష్టం చేశారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న మార్కెట్ చైర్మన్ దంపతులు

**తిరుమలగిరి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త.**



మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో తిరుమలగిరి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పోలింగ్ కేంద్రంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ వచ్చి మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. తిరుమలగిరి మున్సిపాలిటీలో కాంగ్రెస్ జండా ఎగరవేస్తుందని వారు అన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్...
## ...91.52 శాతం పోలింగ్ నమోదు



**చండూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

బుధవారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. చండూరు మున్సిపాలిటీలో పది వార్డులల్లో 11370 మంది



ఓటర్లకు గాను 10406 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 5151, మహిళలు 5254, ఇతరులు 01 ఓటు వినియోగించుకున్నారు. 91.52 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారి ఎల్ మల్లేశం తెలిపారు. కాగా ఎన్నికల్లో భాగంగా చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పోలింగ్ కేంద్రాలవద్ద భద్రత దృష్ట్యా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఎన్నికల విధుల్లో అంగన్వాడీ టీచర్లు, వివెకెలు కేదారి, జగదీశ్వరి, పుష్పలత, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల విధులకు గైరాజరైన 17మంది అధికారులు
### ...షోకాజ్ నోటీసులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**చండూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**


బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాలకు ప్రైసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రైసైడింగ్ ఆఫీసర్, ఇతర పోలింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించి పోలింగ్ కేంద్రాలను కేటాయించారు. అందులో భాగంగా చండూరు మున్సిపాలిటీకి కేటాయించిన 17 మంది అధికారులు ఎన్నికల విధులకు గైరాజరు అయ్యినట్లు అధికారులు గుర్తించారు. దీంతో చండూరు మున్సిపల్ ఎన్నికల విధులకు గైర్హాజరైన 17మంది ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. జి.ఏ.కుమార్ టిఎస్ ఆర్టిసి, ఎండి అశ్రాప్‌జహా ఇరిగేషన్ డిపార్ట్మెంట్, ఎం.ఎ.ఫహీమ్ మైనార్టీ ఆఫీసర్, ఎం.శ్రీదేవి స్కూల్ అసిస్టెంట్, యాట మధుసూదన్ స్కూల్ అసిస్టెంట్ నకిరేకల్, టి.గాయిత్రి కేజీబివి తిప్పర్తి, పి.ప్రజ్వల కేజీబివి కనగల్, నాసేమున్నిస్సా టీచర్ నల్లగొండ, జి.సంతోషికుమారి కేజీబివి కనగల్, జీడిమెట్ల స్వరాజ్యం టీచర్ మైలారం, బి.లలిత హెడ్మాస్టర్ అక్కలయ్య గూడెం, బత్తుల భాస్కర్ ఎం పిపి ఎస్ మర్రిగూడ, ఎం.లలిత కేజీబివి కనగల్, ఎస్.పద్మ టీచర్ చెర్వుగట్టు, ఈ.రమేష్ ఎండోమెంట్ డిపార్ట్మెంట్ నల్లగొండ, కే.కుశలయ్య ఎండోమెంట్ డిపార్ట్మెంట్ నల్లగొండ, పి.ఏడుకొండలు జూనియర్ అసిస్టెంట్ ఎండోమెంట్ డిపార్ట్మెంట్ నల్లగొండ. వీరికి కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

## యాదగిరిగుట్టలో రికార్డు స్థాయి లో పోలింగ్ 89.86శాతం నమోదు

**బొమ్మలరామారం (యాదగిరిగుట్ట )ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు ప్రజాస్వామ్యానికి అంకితభావాన్ని చాటుతూ భారీగా పోలింగ్‌లో పాల్గొన్నారు. మొత్తం 12 వార్డులకు గాను 10వ వార్డు ఏకగ్రీవం కావడంతో మిగిలిన 11 వార్డుల్లో బుధవారం జరిగిన పోలింగ్‌లో 89.86 శాతం ఓటింగ్ నమోదైందని ఎన్నికల అధికారులు వెల్లడించారు. జిల్లాలో అత్యధిక పోలింగ్ నమోదైన మున్సిపాలిటీలలో యాదగిరిగుట్ట ఒకటిగా నిలిచింది. ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభమై సాయంత్రం వరకు ప్రశాంత వాతావరణంలో సాగింది. మొదటి గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు, వృద్ధులు, యువత ఉత్సాహంగా పాల్గొనడం గమనార్హం. కొన్నిచోట్ల మధ్యాహ్నం తర్వాత పోలింగ్ శాతం వేగంగా పెరిగింది. వార్డు వారీగా పోలింగ్ శాతం ఇలా ఉంది: 1వ వార్డు లో84.86, 2వ వార్డు లో90.49, 3వ వార్డు లో 93.33, 4వ వార్డు లో 87.33, 5వ వార్డు లో 90.98, 6వ వార్డు లో 92.43, 7వ వార్డు లో 90.25, 8వ వార్డు లో90.63, 9వ వార్డు లో 90.77, 11వ వార్డు లో 85.56, 12వ వార్డు లో89.56, 3వ వార్డులో అత్యధికంగా 93.33 శాతం పోలింగ్ నమోదవగా, 1వ వార్డులో తక్కువగా 84.86 శాతం నమోదైంది. అయినప్పటికీ అన్ని వార్డుల్లోనూ 80 శాతానికి పైగా పోలింగ్ నమోదు కావడం విశేషం. ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, మైక్రో ఆబ్జర్వర్ల పర్యవేక్షణలో ఓటింగ్ ప్రశాంతంగా పూర్తయిందని అధికారులు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని స్పష్టం చేశారు. అధిక పోలింగ్ శాతం నమోదవడంతో ఫలితాలపై అన్ని రాజకీయ పార్టీల్లోనూ ఆసక్తి నెలకొంది. ప్రజల తీర్పు ఏవిధంగా ఉండబోతుందన్న ఉత్కంఠ నెలకొన్నది. కౌంటింగ్ దశకు చేరుకున్న యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## రాంరెడ్డి పల్లి వద్ద రోడ్డు భద్రతపై వెంటనే స్పందించిన సర్పంచ్




**మర్రిగూడ, ఫిబ్రవరి 11 ప్రభాతవా ర్త:**

మర్రిగూడ మండలం రాంరెడ్డి పల్లి సమీపంలో ఇటీవల తరచూ చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో గ్రామ ప్రజలు వ్యక్తం చేసిన ఆందోళనకు గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ గారు వెంటనే స్పందించారు. సోషల్ మీడియా వేదికగా ప్రజలు ఈ సమస్యను ప్రస్తావించగా, అది తన దృష్టికి వచ్చిన వెంటనే సర్పంచ్ చర్యలు ప్రారంభించారు. రాంరెడ్డి పల్లి సమీపంలోని ప్రధాన రహదారిపై వాహనాల అతివేగం కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. ఈ పరిస్థితిని గమనించిన సర్పంచ్ సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదాల నివారణ కోసం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, రోడ్డు పక్కన ప్రతిబింబించే సూచికల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని, ప్రమాదాలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ లపంగి నరసింహ హామీ ఇచ్చారు. సర్పంచ్ తక్షణ స్పందనపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన వీధిలైట్లు



**మర్రిగూడ ఫిబ్రవరి 11 ప్రభాతవా**

మర్రిగూడ గ్రామ అభివృద్ధికి మరో అడుగు పడింది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మర్రిగూడ గ్రామానికి 58 వీధి లైట్లు మంజూరు చేయడం జరిగింది. ఈ లైట్లను ప్రధాన రహదారులు మరియు అంతర్గత వీధుల్లో ఏర్పాటు చేస్తున్నారు. వీటి ద్వారా రాత్రి సమయంలో గ్రామ ప్రజలకు మెరుగైన వెలుగు సౌకర్యం లభించనుంది. భద్రతా పరంగా కూడా ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉండనుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, సీనియర్ జర్నలిస్ట్ మహేశ్వరం సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు పోనుగోటి శేఖర్, వార్డ్ సభ్యులు మహమ్మద్ జమీర్, జర్పుల హనుమంతు, సిలివేరు కల్పన రవి, తిరుమని అంజమ్మ, ఠీగి సెల్ శ్రీను నాయక్, అమంచ రమేష్ తదితర గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు




## తేరట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం:భాస్కర్



**మర్రిగూడ/గట్టుప్పుల్ ఫిబ్రవరి 11 ప్రభాతవా**

ఈఎల్వీ భాస్కర్ తన స్వగ్రామమైన తేరట్‌పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పాఠశాల అభివృద్ధిపై చర్చించారు. మౌలిక వసతులపై హామీ పాఠశాలలో స్టేజ్ నిర్మాణం, శుద్ధి చేసిన తాగునీటి కోసం వాటర్ ఫిల్టర్ ఏర్పాటు, శుభ్రత కోసం టాయిలెట్స్ నిర్మాణం వంటి అవసరాలను వెంటనే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అదనంగా, అందమైన గార్డెన్ ఏర్పాటు చేసి పాఠశాల వాతావరణాన్ని మరింత ఆకర్షణీయంగా మారుస్తామని తెలిపారు. క్రీడలకు ప్రాధాన్యం విద్యార్థుల శారీరక అభివృద్ధి కోసం క్రికెట్, కోకో క్రీడా సామగ్రి, కిట్లు, స్పోర్ట్స్ డ్రెస్సులు, షూస్ వంటి క్రీడా పరికరాలను సమకూర్చుతానని చెప్పారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా అన్ని రంగాల్లో రాణించేందుకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని పేర్కొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతున్న మర్రిగూడ శివాలయం



**మర్రిగూడ, ఫిబ్రవరి 11 ప్రభాతవా**

మర్రిగూడలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం చేస్తున్నామని గ్రామ సర్పంచ్ వీరమల్ల శిరీష-లోకేష్ గౌడ్ తెలిపారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అలంకరణ, విద్యుత్ దీపాల ఏర్పాటు, శుభ్రత పనులు, భక్తులకు తాగునీటి మరియు ఇతర సౌకర్యాలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "ఈసారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గ్రామ ప్రజల సహకారంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం" అని అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఆలయ కమిటీ తరఫున అన్ని ఏర్పాట్లు వేగవంతం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శేఖర్, గ్రామ ప్రజలు, యువకులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠం కాంగ్రెస్ పార్టీదే : టీపీసీసీ నేతల ధీమా

**ఆలేరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**

ఆలేరు మున్సిపల్ ఎన్నికల్లో చైర్‌పర్సన్ పీఠం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈసారపు యాదగిరి గౌడ్ లు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి, చైర్‌పర్సన్ పీఠాన్ని దక్కించుకుంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయపథంలోనే ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాజి సర్పంచ్ పోరం ప్రధానకార్యదర్శి బిర్లా శంకర్, ఎంపీపీ గంధ మల్ల అశోక్, చీర శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, ముదిగొండ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

# జనగామ జిల్లావ్యాప్తంగా మున్సిపోల్ 80.66శాతం నమోదు

**- జనగామ 79.06శాతం పోలింగ్ నమోదు**
**- స్టేషన్‌ఘన్‌పూర్ 84.47శాతం పోలింగ్ నమోదు**
**- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్**
**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలపోలింగ్ ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం



80.66శాతం పోలింగ్ నమోదు కాగా, జనగామ మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ 79.06శాతం నమోదు అయ్యిందని, అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ 84.47శాతం నమోదు అయినట్లు తెలిపారు. జనగామ జిల్లాలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ జిల్లా వ్యాప్తంగా రెండు మున్సిపల్ కేంద్రాలలో జరిగిన ఎన్నికల్లో మొత్తం 48వార్డులకు 102పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, అందులో మొత్తం 62,595మంది ఓటర్లకు గాను 30,271మంది పురుష ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోగా, 32,314మంది మహిళా ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోగా 10మంది ఇతరులు ఓటుహక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. కాగా, ఉదయం 9గంటలకు 6,627ఓట్లతో 10.59శాతం పోలింగ్ నమోదు కాగా, 11గంటలకు 17,855ఓట్లతో 28.52శాతం పోలింగ్ నమోదు అయ్యింది. అలాగే మధ్యాహ్నం ఒంటిగంట వరకు 31,003ఓట్లతో 49.53శాతం పోలింగ్ నమోదు కాగా, మధ్యాహ్నం 3గంటల వరకు 42,426ఓట్లతో 67.78శాతం పోలింగ్ నమోదు



కాగా, పోలింగ్ పూర్తి సమయం వరకు మొత్తం 50,491మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోగా అందులో 24,534మంది పురుష ఓటర్లు, 25,947మంది మహిళా ఓటర్లు ఓటు వినియోగించుకోగా మొత్తం 80.66శాతం పోలింగ్ నమోదు అయినట్లు జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు.

**- జనగామ మున్సిపోల్ 79.06శాతం నమోదు..:**

జనగామ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 30వార్డులకు గాను 66పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుచేయగా మొత్తం 44,045ఓటర్లకుగాను



అందులో 21,358మంది పురుష ఓటర్లు ఉండగా, 22,678మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఇందులో ఉదయం 9గంటలకు 4,489ఓట్లతో 10.19శాతం పోలింగ్ నమోదు కాగా, 11గంటలకు 11,674ఓట్లతో 26.59శాతం పోలింగ్ నమోదు అయ్యింది. అలాగే మధ్యాహ్నం ఒంటిగంట వరకు 20,545ఓట్లతో 46.65శాతం పోలింగ్ నమోదు కాగా, మధ్యాహ్నం 3గంటల వరకు 28,674ఓట్లతో 65.10శాతం పోలింగ్ నమోదు కాగా, పోలింగ్ పూర్తి సమయం వరకు మొత్తం 34,821మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోగా అందులో 16,914మంది పురుష ఓటర్లు, 17,898మంది మహిళా ఓటర్లు ఓటు వినియోగించుకోగా మొత్తం 79.06శాతం పోలింగ్ నమోదు అయ్యిందని జిల్లా ఎన్నికల అధికారులు తెలిపారు.

**- స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపోల్‌లో 84.47శాతం నమోదు..:**

స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 18వార్డులకు గాను 36పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుచేయగా మొత్తం 18,550ఓటర్లకుగాను అందులో 8,913మంది పురుష ఓటర్లు ఉండగా, 9,636మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఇందులో ఉదయం 9గంటలకు 18,550ఓట్లతో 11.53శాతం పోలింగ్ నమోదు





కాగా, 11గంటలకు 6,181ఓట్లతో 33.32శాతం పోలింగ్ నమోదు అయ్యింది. అలాగే మధ్యాహ్నం ఒంటిగంట వరకు 10,458ఓట్లతో 56.38శాతం పోలింగ్ నమోదు కాగా, మధ్యాహ్నం 3గంటల వరకు 13,752ఓట్లతో 74.13శాతం పోలింగ్ నమోదు కాగా, పోలింగ్ పూర్తి సమయం వరకు మొత్తం 15,670మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోగా అందులో 7,620మంది పురుష ఓటర్లు, 8,049మంది మహిళా ఓటర్లు ఓటు వినియోగించుకోగా మొత్తం 84.47శాతం పోలింగ్ నమోదు అయినట్లు జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు.

జనగామ జిల్లా వ్యాప్తంగా రెండు మున్సిపల్ కేంద్రాలలో నిర్వహించిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలియచేశారు. ఎన్నికల విధులను ప్రతీ ఒక్కరు సమర్థవంతంగా నిర్వహించారని, మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించారన్నారు. ఇందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ధన్యవాదాలు తెలియచేశారు.

# ఒకవైపు విధి నిర్వహణ.. మరోవైపు మాతృమూర్తిగా బాధ్యత

**- వృత్తిధర్మాన్ని, మాతృత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్న మహిళాకానిస్టేబుల్**
**- నర్మెటలో అందరి ప్రశంసలు అందుకుంటున్న తేజావత్ దివ్య**

నర్మెట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరు అని నిరూపిస్తూ, అటు కఠినమైన పోలీసు విధి నిర్వహణలోనూ, ఇటు మాతృమూర్తిగా కుటుంబ బాధ్యతల్లోనూ నర్మెట్ట పోలీస్ స్టేషన్‌కు చెందిన మహిళా కానిస్టేబుల్ తేజావత్ దివ్య అందరికీ ఆదర్శంగా



నిలుస్తున్నారు. సాధారణంగా పోలీసుఉద్యోగం అంటేనే సమయపాలన లేని విధులు, నిత్యం శాంతిభద్రతల పరిరక్షణలో ఒత్తిడితో కూడుకున్నపని. ఇలాంటి క్లిష్టమైన వృత్తిలో ఉంటూనే, దివ్య తనబిడ్డ పట్ల మాతృధర్మాన్ని ఏమాత్రం విస్మరించలేదు. ఖాకీ దుస్తుల్లో సమాజ రక్షణ కోసం బాధ్యతలు నిర్వర్తిస్తూనే, తన చంటిబిడ్డ ఆలనా పాలనా చూసుకుంటూ "మేటి తల్లి"గా, "సమర్థవంతమైన పోలీస్"గా రెండు పాత్రలను సమన్వయం చేసుకుంటున్న తీరు నిజంగా అభినందనీయం.

నర్మెట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న ఆమె, తన వ్యక్తిగత ఇబ్బందులను పక్కనపెట్టి, వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తున్నారు. ఒకచేత్తో శాంతి భద్రతలరక్షణ, మరో చేత్తో బిడ్డ పెంపకం సాగిస్తూ నేటి మహిళా లోకానికి ఆమె ఒక స్ఫూర్తిగా నిలిచారు.

ఆమె అంకితభావాన్ని చూసి తోటి సిబ్బంది, స్థానిక ప్రజలు, ఉన్నతాధికారులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. "అమ్మ మనసు.. పోలీసు బాధ్యత" రెండూ కలగలిసిన దివ్య లాంటి మహిళా ఉద్యోగులు సమాజానికి గర్వకారణం.

# పల్లెప్రకృతి వనాన్ని అందంగా తీర్చిదిద్దుతా

**- సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్**

కొడకండ్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : కొడకండ్ల మండలకేంద్రంలోని పల్లెప్రకృతి వనంను పచ్చటిచెట్లు, పూలమొక్కలతో అందంగా తీర్చిదిద్దుతామని కొడకండ్ల గ్రామసర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్‌నాయక్‌తో కలిసి పల్లెప్రగతి వనంను ఆమె బుధవారం సందర్శించారు. మొక్కల పెంపకంను ఇక్కడ నీటి సౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు ప్రత్యేక పైప్‌లైన్ పనులను, ప్రజలు సేదతీరేందుకు వచ్చినపుడు కావలసిన కనీస సౌకర్యాలను స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి సహకారంతో మెరుగు పరుస్తామని, ఇంకా కావలసిన పూలమొక్కలను నాటిస్తామని, ఇక్కడ ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా పరిసరాల చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు పల్లె ప్రకృతి వనంను సద్వినియోగం చేసుకోవాలని, ఇక్కడ డస్ట్‌బిన్స్ ఏర్పాటు చేస్తామని వనంను సందర్శకులు కూడా పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అందె అరుణకుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వందశాతం ఓటింగ్ లక్ష్యం

**- ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి**
**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :





మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఎన్నికల అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా జరుగుతున్న పోలింగ్ ప్రక్రియని బుధవారం కలెక్టర్ జనగామలోని పలు పోలింగ్‌స్టేషన్‌లను పరిశీలించారు. సెయింట్ మేరీస్, ఏబీవీ హైస్కూల్, జూనియర్ కాలేజ్, ధర్మకంచలోని జడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్‌స్టేషన్‌లో జరుగుతున్న పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు. పోలీస్ బందోబస్తు, ఓటర్లకి ఏర్పాటు చేసిన సౌకర్యాలు, మెడికల్ సదుపాయాలు మొదలగు అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలను ఇచ్చారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపీరామ్, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

**- వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి పరిశీలన..:**



కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ ద్వారా జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్ పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పరిశీలించారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న కలెక్టర్ దంపతులు

జనగామ టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : జనగామ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, డాక్టర్ సయ్యద్ అమీన్ దంపతులు జిల్లాకేంద్రంలోని సెయింట్ మేరీస్ స్కూల్‌లో తమ ఓటుహక్కును ఉపయోగించుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలవద్ద తాగునీరు, ర్యాంపులు, వీల్‌చైర్లు తదితర మౌలిక సదుపాయాలు సమృద్ధిగా కల్పించినట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా కొనసాగుతోందని అన్నారు. పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5గంటల వరకు కొనసాగుతుందని, అర్హులైన ప్రతీఓటరు ఆలస్యం చేయకుండా పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పిలుపునిచ్చారు.






# నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ప్రశాంతం

### పలు వార్డుల్లో పోటాపోటీగా ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు

### హోరాహోరీగా సాగిన పోరు

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 11, ప్రభాత వార్త:** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు అక్కడక్కడ చిన్నచిన్న సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. బుధవారం జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ లో 48 డివిజనులకు కాను 199 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేసి అధికారులు ఎన్నికలు నిర్వహించారు. పురుష ఓటర్లు 68,874 కాగా, మహిళా ఓటర్లు 73,507 మరియు ఇతరులు 56 మంది కాగా మొత్తం 1,42,437 ఓటర్లు ఉన్నారు.



48 డివిజన్లో పోలైన ఓట్లు మొత్తం: 1,10,194 గాను మహిళలు 57,166 మంది, పురుషులు 52,983 మంది కాగా మొత్తం 1,10,194 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. 48 డివిజన్లో ఉదయం 9 గంటలకు 9.73 , 11 గంటలకు 21.47 , మధ్యాహ్నం 01:00 43.31 , 3 గంటలకు 64.11 కాగా 5 గంటలకు 77.77 మొత్తంగా పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు అభ్యర్థుల మధ్య హోరాహోరీగా పోరు సాగి విజయం తమదేనని అభ్యర్థులు చెప్పుకోవడం విశేషం.

## ఆంజనేయస్వామికి పూజలు చేసి.. ఓటేసేందుకు వెళ్లిన మంత్రి కోమటిరెడ్డి

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైదరాబాద్ నుంచి నల్లగొండకు వెళ్తున్న రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మార్గమధ్యంలో చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన కొలువైన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి అర్చన చేసి స్వామివారి శాలువా కప్పి, వేదాశీర్వచనం అందజేసి, తీర్థప్రసాదాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆంజనేయస్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం నల్లగొండ మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో ప్రతి ఓటరు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.





ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములై నల్లగొండ అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరారు. అనంతరం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ 33వ డివిజన్ పరిధిలోని నల్గొండ పబ్లిక్ స్కూల్ పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు బయలుదేరారు. మంత్రి వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## వంటిల్లే సైన్స్...కానీ, మహిళకి చోటేది?

డా. బి .రాధ



**నకిరేకల్. ప్రభాతవార్త. ఫిబ్రవరి 11** బుధవారం రోజు ఇంటర్నేషనల్ డే అఫ్ విమెన్ అండ్ గర్ల్స్ ఇన్ సైన్స్ సందేశాన్ని ప్రచారంలోకి తీసుకువెళ్ళుటకు అంతర్జాతీయ మహిళలు మరియు బాలికల శాస్త్ర దినోత్సవమును నల్లగొండ జిల్లా నకిరేకల్ మైనారిటీ గురుకుల పాఠశాలలో ఆన్లైన్ లో నిర్వహించారు. ప్రసంగకర్తలు గా సి. సి. ఎం. బి., హైదరాబాద్ సీనియర్ శాస్త్రవేత్త (విరమణ) డా. వి. రాధ "సమాజంపై మహిళల శాస్త్రీయ సేవల ప్రభావం" అనే విషయం పై మరియు గాంధీ మెడికల్ కాలేజ్, హైదరాబాద్, ఫిజియాలజీ ప్రొఫెసర్, డా. ఎం. రమా దేవి "యౌవన బాలికలలో మాసిక శుచిత్వం మరియు జంక్ ఫుడ్ ప్రభావం" అనే విషయం పై మాట్లాడారు. జనవిజ్ఞాన వేదిక తెలంగాణ, సమతా సబ్ కమిటీ నిర్వహించిన ఈ సెమినార్‌లో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రశ్నలకు వక్తలు సమాధానాలు ఇచ్చారు. శాస్త్ర, సాంకేతిక, ఇంజినీరింగ్, గణిత రంగాల్లో ( స్టెమ్) లింగపరమైన అసమానత్వం అభివృద్ధి చెందిన దేశాల్లోనూ స్థిరంగా కొనసాగుతున్నట్లు ఖియునెస్కోఖి గుర్తించింది. ఈ అంతరం వల్ల మహిళల మేధాశక్తిని ప్రపంచం పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోతోంది ఉన్నత విద్యలో మహిళలు అద్భుతమైన పురోగతి సాధిస్తున్న ప్పటికీ సైన్స్, టెక్నాలజీ రంగాల్లో వారి ప్రాతినిధ్యం చాలా తక్కువగానే ఉంటోంది. పైగా అధిక వేత నాలతో కూడిన ఉద్యోగాలను వారు అందుకోలేకపోతున్నారు. నేడు కృత్రిమ మేధ కార్యకలాపాల్లో మహిళలు 22 శాతమే ఉండగా, క్వాంటమ్ కంప్యూటింగ్లో మరీ తక్కువగా రెండు శాతానికే పరిమిత మయ్యారు. స్టెమ్ పరిశోధనల్లోనూ వారి ప్రాతినిధ్యం 31శాతానికే పరిమితమని ఐరాస వెల్లడించింది. ఈ విభాగాల్లో వేళ్లూనుకున్న లింగ అసమానత్వం మహిళా సాధికారతకు, దేశార్థికానికీ, యావత్ ప్రపంచ పురోగతికీ విఘాతకరం. ఈ సంగతిని గుర్తించిన పలు దేశాలు స్టెమ్ విభాగాల్లో బాలికలూ, మహిళలకు అవకాశాలను మెరుగుపరిచేలా విధివిధానాలను రూపొందిచాలని ఈ సందర్భంగా సమతా సబ్ కమిటీ డిమాండ్ చేసింది.జెవివి సమతా సబ్ కమిటీ నల్లగొండ జిల్లా కన్వీనర్ యానాల కోకిల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్, నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు వంటపాక నగేష్ మండల జన విజ్ఞాన వేదిక బాధ్యులు సంధ్య, ఉపాధ్యాయులు అంజలి, అరుణ కుమారి పాల్గొన్నారు.

# మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**గరిడేపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు కార్మిక ల కు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నూతన విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లు, నాలుగు లేబర్ కోడ్ ల కు వ్యతిరేకంగా గరిడేపల్లి మండలంలోని వెలిదండ లో అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు . బుధవారం గ్రామంలోని కూడలిలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మోడీ తీసుకువచ్చిన నూతన విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లు, నాలుగు లేబర్ కోడ్ లు, స్వేచ్ఛావాణిజ్యం పేరుతో ట్రంప్ తో అమెరికా ఉత్పత్తుల దిగుమతికి సుంకాలు ఎత్తివేయడం దుర్మార్గమని అన్నారు. మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి జిరాంజీ పేరును తీసుకువచ్చి గతంలో ఉన్నటువంటి విధానాన్ని పక్కన పెట్టి రాష్ట్రాలపై భారం మోపుతూ కేంద్రం పక్కకు తప్పుకునేటటువంటి విధానాన్ని అవలంబిస్తుందని, అందులో భాగంగానే రాష్ట్రాలపై 40 శాతం కేంద్రం 60 శాతం బరించే విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను పక్కనపెట్టి నాలుగు కోడ్ లు గా తీసుకువచ్చి కార్పొరేట్లకు సంపన్న వ్యాపార వర్గాలకు అనుకూలంగా మలిచారని వీటికి వ్యతిరేకంగా ఈనెల 12 న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సభలో రైతులు, కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం డివిజన్ అధ్యక్షులు పారేల్లి నాగయ్య, ఇప్ప జిల్లా నాయకుడు కామల్ల శ్రీను, గండు నాగేష్, చనగాని పెద్ద సాంబయ్య, చనగాని పర్వతాలు, గండు మల్లయ్య, లచ్చయ్య, ముత్తయ్య, మల్లేష్, చనగాని లక్ష్మయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.







## చిట్యాల మున్సిపల్ ఎన్నికలలో 87.88 పోలింగ్

చిట్యాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త




చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల్లో 87.88 పోలింగ్ నమోదయింది. మొత్తం 12,118 ఓట్లకు గాను 10,649 ఓటర్లు తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మొత్తం 12 వార్డులకు గాను 24 పోలింగ్ బూత్ లలో ఓటింగ్ నమోదు ప్రక్రియ చేపట్టారు. అత్యధికంగా ఒకటో వార్డులో 1073 ఓట్ల కాను 1008 ఓట్లు నమోదు అయ్యాయి. అత్యల్పంగా 11వ వార్డులో 998 ఓట్లకు గాను 834 ఓట్లు నమోదు అయ్యాయి. వార్డుల వారీగా రెండవ వార్డులో 1059కి 941, మూడో వార్డులో 977 కి గాను 821, నాలుగో వార్డ్ లో 983 కి 831, 5వ వార్డులో 1018 కి 909, 6 వార్డులో 933 కు గాను 809, 7 వార్డులో 937 కు గాను 821, 8 వ వార్డులో 979 కి గాను 856, 9 వ వార్డు లో 1024 కు గాను 929, 10 వ వార్డులో 1099 కు గాను 964, 11 వ వార్డు లో 998 కు గాను 834, 12 వ వార్డు లో 1038 కు గాను 926 ఓట్లు నమోదు అయ్యాయి.

## డ్రైవర్ కుటుంబానికి పెద్ది ఫౌండేషన్ ఆర్థిక సహాయం

కట్టంగూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త,



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన డ్రైవర్ కారింగు శ్రీకాంత్ గౌడ్ కుటుంబాన్ని బుధవారం పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహగౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాలనర్సింహగౌడ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలే లక్ష్యంగా పెద్ది ఫౌండేషన్ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెవుగోని జనార్దన్ గౌడ్, మండల పార్టీ నాయకులు నోముల వెంకటేశ్వర్లు, పోగుల అంజయ్య గౌడ్, ముక్కాముల సత్తయ్య, బిజెపి జిల్లా నాయకులు కోమటి భాస్కర్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ రాచకొండ యాదయ్య గౌడ్, కొంపెల్లి లక్ష్మయ్య, అంతటి నాగేశ్, చెనగోని శ్రీనివాస్ గౌడ్, యర్కల మల్లేష్ గౌడ్, జిల్లా యాదయ్య, చెరుకు రామన్న, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**బీబీనగర్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని పడమటి సోమారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీ లింగ బసవేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు చైర్మన్ సందిగారి బస్వయ్య, ఇఒ నరెందర్ రెడ్డి సమక్షంలో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం సుప్రభాత సేవ, నిత్య పూజ, బ్రహ్మోత్సవాంగ గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్ష కంకణధారణ, అంకురార్పణ, అఖండ దీపారాధన, శ్రీ లింగ బసవేశ్వర స్వామి అభిషేకం, ఆంజనేయ స్వామి అభిషేకం కార్యక్రమాలను అర్చకులు ఝుర్పుల రాం సింగ్, ఎలమంచి రాజశేఖర్ శర్మ, ఝుర్పుల పుణ్యాసింగ్ లు నిర్వహించారు. సాయంత్రం ఎదురుకోళ్లు, రాత్రి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. కార్యక్రమాన్ని ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, తహసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, సిఐ ఎం.



ప్రభాకర్ రెడ్డి, ఎస్ఐ ఎన్. రమేష్, దేవదాయ శాఖ సూపరెండంట్ భాస్కర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, ధర్మకర్తలు ఆలెటి బలరాం, ఆల్వ గోపాల్ రెడ్డి, నడికుడి వెంకటేష్, గొరుకంటి సుజాత,మాజీ యంపిటిసి బొమ్మ గొని బస్వయ్యగౌడ్, మాజీ దెవాలయం చైర్మన్ లు ఎర్రబోతు శ్రీనివాసరావు, ఆల్వ వీరారెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆల్వ రామకృష్ణ రెడ్డి, ఆలెటి రాంకొండల్, కంభం భాస్కర్ గౌడ, వాకిటి యాదిరెడ్డి, కుంభం సుభాష్ గౌడ్, తలబొయిన క్రిష్ణ యాదవ్, ఎలిమినెటి కిషొర్ రెడ్డి, బొమ్మ గొని బాలయ్య, జమ్మిగారి మదు, సందిగారి చందు, దాసరి బస్వయ్య తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి ఆరోపణల పై విచారణ జరపాల్సిందే

**యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త**

:నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలోని మదర్ డెయిరీలో అవినీతి ఆరోపణలు రాజకీయ, సహకార వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మదర్ డెయిరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్ బుధవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి పాదాల చెంత చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డిపై సంచలన ఆరోపణలు చేస్తూ వివరాలు వెల్లడించారు. ఇటీవల కాలంలో రూ.1,58,30,244 మేర అక్రమంగా కమిషన్లు తీసుకున్నారని, ఫార్ముల వద్ద పాలపొడి కొనుగోలు, పాలు కొనుగోలు,అమ్మకాలు, కట్టెల కొనుగోలు తదితర లావాదేవీల్లో అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఈ మేరకు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు.రైతులకు తొమ్మిది బిల్లుల రూపంలో సుమారు రూ.23 కోట్ల మేర బకాయిలు ఉన్నాయని భాస్కర్ గౌడ్ తెలిపారు. రూ.10 కోట్లు సమీకరించి బకాయిలు చెల్లిస్తామని చైర్మన్ చెప్పినా ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. రైతుల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని, పాల సరఫరాపై ప్రభావం పడే ప్రమాదం ఉందని



పేర్కొన్నారు.మదర్ డెయిరీ పాలకవర్గంలో అంతర్గత విభేదాలు తీవ్రంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. కమిషన్ వ్యవహారాల్లో ఇతర డైరెక్టర్ల పాత్రపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతూ, అవినీతి సొమ్ములో ఎవరికైనా భాగస్వామ్యం ఉందా లేదా స్పష్టం చేయాలని భాస్కర్ గౌడ్ డిమాండ్ చేశారు.రైతుల బకాయిలు వెంటనే చెల్లించకపోతే హయత్‌నగర్‌లోని మదర్ డెయిరీ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పాల సెంటర్ చైర్మన్లు పోసుకొండ మధు, బాలరాజు రెడ్డి తదితరులు ఆయనతో ఉన్నారు.

## ముగిసిన మోత్కూర్ మున్సిపల్ పోలింగ్ 86.93 శాతం పోలింగ్ నమోదు

**మోత్కూర్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త;**

మోత్కూర్ మున్సిపాలిటీలో బుధవారం మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతమైన వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచే ఓటర్లు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగింది. వృద్ధులకు ఓటు హక్కును వినియోగించుకోవడానికి అన్ని వసతులు కల్పించారు. ఎన్నికల్లో మున్సిపాలిటీ పరిధిలోని 26 బూతులలో మొత్తం 14,383 మంది ఓటర్లకు గాను 12,503 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, దీనితో మొత్తం 86.93 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. కొన్ని చోట్ల ఓటర్లకు సరైన సమయంలో ఓటర్ స్లిప్పులు అందకపోవడంతో ఇబ్బందులు తలెత్తాయి.



ముఖ్యంగా స్థానిక ప్రైమరీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తొలిసారి ఓటు వేస్తున్న యువతతో పాటు ఇతర ఓటర్లు కూడా ఓటు వేసిన అనంతరం ఉత్సాహంగా సెల్ఫీలు దిగుతూ తమ బాధ్యతను చాటుకున్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామిల్ కొండగడప, మోత్కూర్ జడ్పిహెచ్ఎస్ హైస్కూల్, గాంధీనగర్ , ఏడో వార్డు బి సి హాస్టల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులను పరిశీలించి ఓటింగ్ సరళని తెలుసుకున్నారు. మొత్తానికి మోత్కూర్ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పోలీసుల పహారా మధ్య ముగిసాయి.

## ముగిసిన పుర ఎన్నికల పోలింగ్

**కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య హోరాహోరి**

**పోరుబందోబస్తును పర్యవేక్షి ంచిన ఎస్పి ఆకాంక్ష యాదవ్**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగియగా, రాజకీయ వాతావరణం మాత్రం వేడెక్కింది. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ప్రత్యక్ష పోటీ నెలకొనడంతో పలు వార్డుల్లో ఉత్కంఠ తారాస్థాయికి చేరింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసినా, చివరి గంటలో ఓటర్ల రద్దీ గణనీయంగా పెరిగింది. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 14383 ఓటర్లు ఉండగా ఇందులో 12502మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు .అలాగే ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో 13632 మంది ఓటర్లు ఉండగా ఇందులో 11697 మంది ఓటర్లు హక్కును వినియోగించుకున్నారు. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో 47831 మంది ఓటర్లు ఉండగా 39664 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో 15827మంది ఓటర్లు ఉండగా ఇందులో 14394 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్న. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 25801మంది ఓటర్లు ఉండగా ఇందులో 23713 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో 12728మంది ఓటర్లు ఉండగా అందులో 114 28 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో మొత్తం 130192 మంది ఓటర్లు ఉండగా అందులో 113398మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.. జిల్లావ్యాప్తంగా 87.1శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారుల ఘనంగాలు వెల్లడిస్తున్నాయి .2020లో జరిగిన పూరపాలిక ఎన్నికల్లో 89.48 శాతం మంది ఓటు హక్కును విని గెలుచుకున్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం కొంత ఓటింగ్ శాతం తగ్గింది. జిల్లా వ్యాప్తంగా 102 వార్డు స్థానాలకు 353 మంది అభ్యర్థులు పోటీపడ్డారు .ఎక్కడా ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఎప్పటికప్పుడు పోలింగ్ సరళి పై వెబ్ కాస్టింగ్ ద్వారా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ .భాస్కర్ రావు ,ఇతర ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశారు.

### మహిళలు, వృద్ధులు భారీగా ఓటింగ్..

.ఈసారి మహిళా ఓటర్ల స్పందన గణనీయంగా పెరిగినట్లు అధికారులు వెల్లడించారు. పలు కేంద్రాల్లో వృద్ధులు, దివ్యాంగులు ప్రత్యేక సదుపాయాల సహాయంతో ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీల్‌చైర్ సౌకర్యం, తాగునీరు, షెల్టర్ వంటి ఏర్పాట్లు చేయడం వల్ల పోలింగ్ సాఫీగా సాగింది.

### కలెక్టర్ ప్రత్యక్ష పర్యవేక్షణ.

.జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు భువనగిరి, మోత్కూర్, యాదగిరిగుట్ట ,ఆలేరు ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని సమీక్షి ంచారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగుతున్నదని పేర్కొన్నారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతాన్ని విడుదల చేయడం ద్వారా పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చారు.




## సిఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వలిగొండ మోడల్ స్కూల్ విద్యార్థులు

**వలిగొండ జనవరి 11 ప్రభాతవార్త**



: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని గురుకుల పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలో వలిగొండ మండలంలోని లోతుకుంట గ్రామంలో గల మోడల్ స్కూల్ విద్యార్థులు ఖో,ఖో పోటీలో ద్వితీయ బహుమతి గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులు లోకేష్ కుమార్,ప్రశాంత్ కుమార్, నిఖిల్,యశ్వంత్ చారిలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ జి ఐలయ్య,బుధవారం తెలిపారు.వీరిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి జలంధర్ రెడ్డి,మండల విద్యాధికారి ఎస్ భాస్కర్, ఎస్సై యుగెంధర్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ రహిసున్నీస బేగం,గ్రామ సర్పంచ్ రాములు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## వందేళ్ళ వయసులో ఓటు వినియోగించుకున్న బామ్మ

**మోత్కూర్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త;**



ఓటు హక్కు ఎంతో కీలకమైనదని, దానికి వయసుతో నిమిత్తం లేదని మోత్కూర్ మున్సిపాలిటీ జామ చెట్ల బావికి చెందిన వందేళ్ల వృద్ధురాలు రంగమ్మ నిరూపించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పట్టణంలోని 9వ వార్డు పరిధిలో ఉన్న 20వ పోలింగ్ కేంద్రంలో ఆమె తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. వయసు పైబడటంతో కుటుంబ సభ్యుల సహకారంతో పోలింగ్ కేంద్రానికి చేరుకుంది. 100 సంవత్సరాల వయసులోనూ తన బాధ్యతను మరువకుండా ఓటు వేయడానికి వచ్చిన రంగమ్మ ను ఇప్పటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, పలువురు అభిప్రాయపడ్డారు. పోలింగ్ కేంద్రం వద్ద ఉన్న ఎన్నికల సిబ్బంది ఆమెకు ప్రత్యేక గౌరవం కల్పించి, ఓటు వేసేందుకు సహకరించారు.

## శాంతంగా ముగిసిన భువనగిరి మున్సిపల్ ఎన్నికలు

**82.93 శాతం పోలింగ్ నమోదు**

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

: మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం భువనగిరి పట్టణంలో ప్రశాంత వాతావరణంలో ముగిసిన ఎన్నికలు. పట్టణ కేంద్రంలో సమస్య ఆత్మక కేంద్రాలను గుర్తించి పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిశాయి.35 వార్డులకు గాను మొత్తము 47831 ఓటర్లు ఉండగా పోలింగ్ ముగిసే సమయానికి 39665 ఓట్లు నమోదు కాగా 82.93 శాతము పోలింగ్ నమోదు అయినట్లు మున్సిపల్ అధికారులు ప్రకటించారు.

## నేటి దేశవ్యాప్త సమ్మెకు ఏఐఎఫ్ డి ఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ మద్దతు

**ఫిబ్రవరి 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



ఽంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక కార్పోరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025, విబిజి రాంజీ చట్టం,విత్తన సవరణ బిల్లు, ఎల్బీసీలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించాలని ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గడ్డం నాగార్జున అన్నారు. ఈ రోజు పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు ఈనెల 12న జరుప తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (తి.నీదీళీ) రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కార్మికులు, కర్షకులు, ప్రజాసంఘాలు ఈ సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిరక్ష్యం చేయడం వల్ల రానున్న రోజుల్లో దేశ భవిష్యత్తు ప్రమాదంలో పడే పరిస్థితులు నెలకొన్నాయి. జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలి, వికసిద్భారత్ శిక్ష అధిష్టాన్ బిల్లు 2025 రద్దు చేయాలి, సమానత్వపు యూజీసీ మార్గదర్శకాలు అమలు చేయాలి, కేంద్రం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ సవరించి విద్యారంగానికి 10శాతం నిధులు కేటాయించాలి. ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి దేశవ్యాప్త సమ్మెకు దేశ ప్రజలంతా సంఘీభావం తెలిపి సమ్మెను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలు రద్దు చేసే అంతవరకు ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

కాజీపేట్ ఫిబ్రవరి11(ప్రభాత వార్త)



కాజీపేట మండల్ సోమిడి గ్రామానికి చెందితాళ్లపల్లి.అశోక్,శోభ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను 62వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల.జయకర్,కుమ్మరి.రవికుమార్,కుమ్మరి.కిరణ్, టేకులగూడెం కాంగ్రెస్ నాయకులు సోంపల్లి. ఇమ్మానియేల్,మాతంగి.చింటూ ప్రశాంత్, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో బీమా చెక్కులు పంపిణీ

**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 11 (ప్రభాత వార్త)**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ యూనియన్ బ్యాంక్ మేనేజర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ చెక్కులను మృతుల కుటుంబాలకు అందజేశారు. బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు లో ప్రమాద బీమా లను బ్యాంకు ఖాతాదారులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వర్షిత్, రవీందర్ ,బ్యాంక్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సి ఎఫ్ ఎల్ సెంటర్ ఫైనాన్షియల్ లిటరసీ వీక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 11**

రాయపర్తి మండలము కిష్టాపురం గ్రామంలో వర్ధన్నపేట సి ఎఫ్ ఎల్ సెంటర్ ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ వీక్ ( నీలిజూ) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాయపర్తి ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీలత మేడం గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ గారు మాట్లాడుతూ బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కేవైసీని అప్డేట్ చేసుకోవాలని సూచించారు. కేవైసీ పూర్తయితే ఖాతా యాక్టివ్ గా ఉండి ప్రభుత్వ సబ్సిడీలు మరియు వివిధ సంక్షేమ పథకాలు లబ్ధి నేరుగా ఖాతాలో జమవుతుందని తెలిపారు. అనంతరం వర్ధన్నపేట సిఎఫ్ఎల్ కౌన్సిలర్ కమలాకర్ మాట్లాడుతూ కేవైసీ అప్డేట్ తో పాటు అనవసరమైన లింకులను ఓపెన్ చేయకుండా జాగ్రత్త గా ఉండాలని, ఎవరు కూడా మనీ మ్యూల్ బారిన ఉండాలని కూడా సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గారు, గ్రామ ఉపసర్పంచ్ మరియు గ్రామ వార్డు సభ్యులు గ్రామస్తులుప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

**ఫిబ్రవరి 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు వరంగల్ రీజియన్ పరిధిలోని శైవ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మొత్తం 235 ప్రత్యేక బస్సు సర్వీసులు శైవ పుణ్యక్షేత్రాలకు నడపడానికి ఏర్పాటు చేశామని తెలియజేశారు. వాటిలో వేములవాడకు 60 బస్సులు, కాళేశ్వరానికి 50 బస్సులు, కొమరవెల్లికి 40 బస్సులు, అయినవోలుకు 25 బస్సులు, కురివికి 20 బస్సులు, పాలకుర్తికి 25 బస్సులు, రామప్పకు 15 బస్సులు, మరియు గుండంకు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేయబడ్డావని అన్నారు. అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం పాలకుర్తి, రామప్ప, కొరివి, మరియు కొమరవెల్లి శైవ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక ఆర్టిసి శిబిరాలు ఏర్పాటు చేయనున్నామని అన్నారు

## అంతర్జాతీయ సెమినార్ కు డివై ఎస్ఓ అశోక్ కుమార్

**ప్రభాత వార్తా సుబేదారి:**



గోవాలో ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు జరిగే ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ అంతర్జాతీయ సెమినార్ కు హనుమకొండ జిల్లా యువజన, క్రీడాభివృద్ధి అధికారి గుగులోతు అశోక్ కుమార్ ఎంపిక య్యారు. కాకతీయ యూ నివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, నిట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డాక్టర్ రవికుమార్ దగ్గర ఫిజికల్ ఎడ్యుకేషన్ లో పీహెచ్ డీ చేస్తున్న అశోక్ కుమార్ గోవాలో జరిగే అంతర్జాతీయ సెమినార్ లో ఖిది లైఫ్ అండ్ అచీవ్ మెంట్ ఆఫ్ ఠాకూర్ దేవ్ సింగ్ ఖి పై పేపర్ ప్రజెంటేషన్ చేయనున్నారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ ను గైడ్ డాక్టర్ రవికుమార్, ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అజీజ్ ఖాన్, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీ లు, కోచ్ లు అభినందించారు.

## పేద ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం:

**ఽప్రభాతవార్త సుబేదారి:ఽ**



ఎద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కల్యాణ లక్ష్మి ౣ, షాదీ ముబారక్ పథకాల ద్వారా కొండంత అండగా నిలుస్తోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు. హనుమకొండ గోకుల్ నగర్ లోని అంబేద్కర్ భవన్లో బుధవారం హనుమకొండ మరియు కాజీపేట మండలాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మి ౣ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గారు మొత్తం 159 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 1,59,18,444 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఆడబిడ్డల వివాహాల కోసం తల్లిదండ్రులు అప్పుల పాలు కాకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన ఆశయమని పేర్కొన్నారు. గతంలో పెళ్లిళ్లు చేయాలంటే పేదలు పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ పథకం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా ఆర్థిక సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హుడికి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## బాల్య వివాహాలు జరిపితే కఠిన చర్యలు తప్పవు

ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డిఆత్మకూరు, ప్రభాతవార్త ఫిబ్రవరి 11:బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి సూచించారు. బుధవారం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు షేర్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్య వివాహాల నిర్మూలన ప్రచార రథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాలు జరిగితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. బాలికల పుట్టిన తేదీలు మార్పులు చేసి వివాహాలు జరిపితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాలు బాలికల విద్య, ఆరోగ్యం, శారీరక-మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిపుట్ట.రవి

కాజీపేట్ ఫిబ్రవరి11(ప్రభాత వార్త)



కాజీపేట మండల్ సోమిడి గ్రామానికి చెందితాళ్లపల్లి.అశోక్,శోభ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీవె ఽంబం ఽ,పుట్ట.రవి,పుట్ట.శ్రీనివాస్, పాస్టర్సోంపల్లి.ఇవ ్మానియేల్, ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వీరభద్ర స్వామి దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి దంపతులు

**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 11(ప్రభాత వార్త)**

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన భద్రకాళి సమేత కొత్తకొండ వీరభద్ర స్వామి వారిని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు మాజీ ఎమ్మెల్యే కి ఘనస్వాగతం పలికి స్వామివారికి కోడె , కోరమిషం, గుమ్మడికాయతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అర్చకులు స్వామి వారి చిత్రపటం అందజేసి స్వామివారి తీర్థప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజయ్య ,మొగిలిపాలెం రాంబాబు, శ్రవణ్, శ్రీకాంత్, వినయ్ శర్మ, కాంగ్రెస్ నాయకులు పిడిశెట్టి కనకయ్య, వెంకటస్వామి, భాస్కర్ రెడ్డి , భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ్ లక్ష్మి,షాదీ,ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

కాజీపేట్ ఫిబ్రవరి11(ప్రభాత వార్త)

వరంగల్ పశ్చిమ,నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు చేయూత అందిస్తున్న పథకాలు కళ్యాణ్ లక్ష్మి ౣ,షాదీ ముబారక్ 159 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని.రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంతన్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లప్పుడూ సాయం చేస్తుందని అతి త్వరలో డబుల్ బెడ్ రూమ్ లను నిరుపేదలకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, విజయ శ్రీ సయ్యద్ రజాలితో పాటు కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న,జక్కుల.రవీందర్ యాదవ్ పోతుల శ్రీమన్ మాజీ కార్పొరేటర్ నాగరాజ్ అంబేద్కర్ రాజు అస్మా థైసిన్ క్రాంతి భరత్ పోగుల రాకేష్



# హుజూర్‌నగర్‌లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**27 వార్డులలో 82.88పోలింగ్**



**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ పట్టణ మున్సి పాలిటీ ఎన్నిక పోలింగ్ బుధ వారం ప్రశాంతంగా ముగిసింది. మున్సిపాలిటీలో మొత్తం 28 వార్డ్ లు ఉండగా మూడో వార్డ్ ఏకగ్రీవం కావడంతో 27 వార్డు ల ఎన్నికలకు గాను 54 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఈ పోలింగ్ కేంద్రాల్లో ఉదయం ఏడు గంటల నుండి 10 గంటల



వరకు మందకోడిగా ఓటింగ్ జరగగా మధ్యాహ్నానికి పోలింగ్ ఉపందుకుంది. మొత్తం 111 మంది అభ్యర్థులు 27 వార్డుల లో పోటీ చేయగా పోలింగ్ మొత్తంగా 82.88 గా నమోద యింది. పోలైన ఓట్లలో11,287 మంది పురుషులు,12,633 మంది మహిళలు, ఇతరులు 6గురు ఉన్నారు మొత్తం 23,926 మంది ఓటర్లు మున్సి పల్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నా రు. ఎన్నికల కేంద్రాల వద్ద ఎలాం టి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ప్రత్యేక బందో బస్తు ఏర్పాటు చేయగా జిల్లా ఎస్పీ ఎస్ పి కే నరసింహ పలు పోలింగ్ కేంద్రాలకు వచ్చి బందో బస్తు ఏర్పాట్లను పరిశీ లించారు. కాగా ఎన్నికల ఫలి తాలను జిల్లా ఎన్నికల అధికా రులు ఈనెల 13 న సూర్యాపేట జిల్లా కేంద్రం లో కౌంటింగ్ నిర్వ హించి వెలువరించనున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగి యడంతో అధికారులు, పోలీస్ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

# నేరేడుచర్ల పుర పోలింగ్ 79.24 శాతం

ప్రశాంతంగా పోలింగ్ .......

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకుడు పాండా దాస్



**నేరేడుచర్ల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** నేరేడుచర్ల పురపాలక రెండవ సాధారణ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి, స్థానిక మున్సిపాలిటీలో 79.24 శాతం పోలింగ్ నమోదయింది, 15 వార్డులకు 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు, మొత్తం ఓట్లు 13746 ఓట్లకు గాను 10893 ఓట్ల పోలింగ్ జరిగింది, పురుషులు 6629 ఓటర్ల గాను 5142 ఓటర్లు,



మహిళలు 7116 ఓటర్లకు గాను 5750 ఓట్లు వేశారు, అత్యధికంగా 7వ వార్డులో 93.19 శాతం, అత్యల్పంగా 10 వ వార్డులో 68.70 శాతం ఓట్లు నమోదు అయ్యాయి, పోలింగ్ కేంద్రాలను ఉమ్మడి జిల్లా ఎన్నికల పరిశీలకులు జి ఎస్ పాండా దాస్ , ఆర్ డి ఓ శ్రీనివాసులు, డి ఎస్ పి శ్రీనివాస్ రెడ్డి లు పరిశీలించారు, ఉమ్మడి నల్లగొండ జిల్లా టి ఎస్ ఆర్ టి సి రీజినల్ మేనేజర్ కొణతం జాన్ రెడ్డి దంపతులు స్థానిక నాలుగవ వార్డ్ లో రాజీవ్ నగర్ ప్రాథమిక పాఠశాల పోలింగ్ బూత్ లో ఓటు హక్కు వినియోగించుకున్నారు, జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి నేరేడుచర్ల లో ఓటు వేశారు,30 పోలింగ్ కేంద్రాలను ఆరు జోన్లుగా, ఆరు రూటులుగా విభజించి180 మంది పోలీస్ సిబ్బంది, ఒక డీఎస్ పి, ముగ్గురు సీఐలు, 8 మంది ఎస్ ఐ లు, 68 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు, నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిని భద్రతలను పరిరక్షించారు, ఎన్నికలకు కావలసిన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ చెన్నపోయిన నాగరాజు, తహసిల్దార్ సురగి సైదులు లు పర్యవేక్షించారు,

# వైభవంగా గణపతి హోమములు, అర్చనలు

మేళ్ళచెరువు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



స్థానిక అరకల గణపతిస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభు లింగేశ్వరస్వామి ఆలయములో, సువర్ణకాలనీలో వేంచేసి యున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయములో బుధవారం సందర్భ ముగా గణపతిహోమములు, అష్టోత్తర శతనామార్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ, భజనలు, గుడిసేవలు, విశేషఅర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నాగెళ్ళ శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గడ్డిపల్లిలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

**గరిడేపల్లి,ఫిబ్రవరి 11 , ప్రభాతవార్త :** బ్యాంకు ఖాతాదారులు సైబర్ నేరాల పై కలిగి సురక్షిత బ్యాంకింగ్ విధానాలు అవలంబించాలని గడ్డిపల్లి ఎస్ బి ఐ బ్యాంకు మేనేజర్ హరిప్రసాద్ అన్నారు . ఆర్థిక అక్షరాస్యత వారోత్స వాల లో బాగంగా బుధవారం మండలంలోని గడ్డిపల్లి ఎస్ బి ఐ బ్యాంకు ఆద్వర్యంలో ఖాతా దారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు . గుర్తు తెలియని నెంబర్ లనుంచి సెల్ ఫోన్ కు వచ్చిన బ్లూ లైన్ లింకులపై క్లిక్ చేయకూడదని సూచించారు . ఎవరైనా తాము బ్యాంకు నుంచి మాట్లాడుతున్నాము మీ ఖాతా కేవైసీ చేయాలని ఓటిపి , ఖాతా నెంబర్, ఆధార్ నెంబర్ లు అడిగితే వివరాలు ఇవ్వవద్దని చెప్పారు .వివరాలు చెపితే అకౌంట్‌లోని డబ్బులు పోగొట్టు కుంటారని వివ రించారు. ప్రతీ ఖాతాదారుడు పీఎం ఎస్బి వై. పి ఎం జె జె ఏ బి వై ఇన్సూ రెన్సు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ పల్లి శ్రవణ్ కుమార్ ,గ్రామ సర్పంచ్ మా చె ట్టి నాగలక్ష్మి శ్రీహరి, సింగిల్ విండో చైర్మన్ గంట సుధాకర్ రెడ్డి, మాజీ చైర్మన్ రామినేని వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రటరీ ఆర్ సైదా ,సీఈఓ సైదయ్య ,రమేష్ ,మహేష్ ,వెంకటరమణ ,రాజలింగం ,ఉపేందర్ ,ఖాతాదారులు , తదితరులు పాల్గొన్నారు.







# మేళ్ళచెరువు జాతరను ఘనంగా నిర్వహించాలి

మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్తల కమిటీవారు బుధవారం నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖా రాష్ట్ర మంత్రి వర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి మహాశివరాత్రి మేళ్ళచెరువు తిరునాళ్ళ జాతర కార్యక్రమాలకు తప్పనిసరిగా రావలసిందిగా మంత్రిని ఆహ్వానించారు. ఈ సందర్భముగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ 5రోజుల కళ్యాణ మహోత్స వ తిరునాళ్ళ జాతర కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో గొప్పగా జరగాలని జాతరలో పాల్గొనే లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరుగ కుండా చూడాలని 5రోజులపాటు జరిగే అన్ని కార్యక్రమాలు విజయ వంతం కావాలని కోరారు. మంత్రితోపాటు కోదాడ యం.యల్.ఏ. పద్మావతి ఉత్తమ్ రెడ్డిని ఆహ్వానించారు. మంత్రి దంపతులు ఇద్దరు తప్పని సరిగా 5రోజుల కార్యక్రమాలలో పాల్గొనాలని ధర్మకర్తలు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమములో ఆలయ చైర్మన్ వెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువరనశర్మ, శివధనుంజయశర్మతో పాటు ధర్మకర్తలు అనేకమంది గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# కుందూరు జానారెడ్డిని ఆహ్వానించిన మేళ్ళచెరువు ఆలయ కమిటీ

మేళ్ళచెరువు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్తల కమిటీవారు బుధవారం మాజీమంత్రివర్యులు కుందూరు జానారెడ్డిని కలిసి "మహాశివరాత్రి మేళ్ళచెరువు తిరునాళ్ళ జాతర కార్యక్రమాలకు తప్పనిసరిగా రావలసిందిగా మాజీమంత్రిని ఆహ్వానించారు. 5రోజుల కార్యక్రమాలలో పాల్గొనాలని ధర్మకర్తలు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమములో ఆలయ చైర్మన్ వెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మతో పాటు ధర్మకర్తలు అనేకమంది గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి వారిని దర్శించుకున్న రామానుజ జీయర్ స్వామి

**హుజూర్ నగర్ రూరల్ ,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త**



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీ ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానన్నీ భీమవరం కి చెందిన శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారు సంద ర్శించి, స్వామి వారికి దర్శించు కున్నారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామి దర్శనానంతరం వారికి దేవస్థానం తరపున పూలదండతో సత్కరించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఆలయం ఎంతో ప్రాసిస్త్యమైనదని ,ఇక్కడి సాంప్రదాయ వ్యవహారాలు అన్ని బాగున్నాయని కొనియాడారు. ఈ దేవాలయానికి స్థిరాస్తి భూములు ఎక్కువగా ఉన్న తగినంత ఆదాయం లేకపోవడం వలన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆదాయం పెంచి దైవ కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, శ్రీనివాస చార్యులు, రమణాచారి, వెంకన్న, శ్రీనివాసరావు, సత్యనారాయణ, లక్ష్మి,అరుణమ్మ , కిరణ్ గౌడ్, ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మొల్లగూడెం గ్రామానికి వచ్చే రెండు రోడ్లు మట్టి రోడ్లే.

. రాజాపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవా

రాజాపేట మండలం మల్ల గూడెం గ్రామ పరిస్థితి దయనీయంగా ఉంది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు చేయగా అభివృద్ధి సంక్షేమ పనుల విషయంలో ఆమడ దూరంలో ఉంది. గ్రామానికి చేరుకునేందుకు ఉన్న రెండు రోడ్లు మట్టి రోడ్లు గానే ఉండిపోవడంతో ప్రజల పరిస్థితి మరి అద్వానంగా తయారయింది. గ్రామంలో ఎన్ని పార్టీలు ఉన్నా ప్రజలందరికీ ఒకటే మాట రెండు రోడ్లను బీటీ రోడ్డులుగా మార్చాలని విన్నవించుకుంటారు. పాము కుంట గ్రామపంచాయతీ మధిర గ్రామంలో కొనసాగుతున్నప్పటినుండి, ప్రస్తుతం ప్రత్యేక గ్రామపంచాయతీ అయినప్పటివరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులంతా ముక్తకంఠముతో ఘోషిస్తున్నారు. కాష గూడెం నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మల్ల గూడెం రెండు కిలోమీటర్లు కంకర గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో వేయగా, మిగిలిన ఒక కిలోమీటరు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మట్టిపోసి చేతులు దులుపుకున్నారు. పనులు ప్రారంభం అవుతున్న సమయంలో బిటి రోడ్డు ఏర్పాటు జరుగుతుందని సంతోష పడిన ప్రజలకు నిరాశే మిగులుతుంది. పుట్టగూడెం గ్రామం నుండి మల్ల గూడెం గ్రామానికి రెండు కిలోమీటర్ల రోడ్డు ఉండగా పూర్తి మట్టి రోడ్డుతో ద్విచక్ర వాహనాచోదకులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటారు. అధికారుల సైతం మల్ల గూడెం గ్రామానికి వెళ్లాలంటే తప్పని పరిస్థితుల్లో ఇబ్బంది పడుతూ వస్తారు. పూర్తిగా వ్యవసాయ పాడిపై ఆధారపడి ఉన్న 100 కుటుంబాల మల్ల గూడెం ప్రజలు రైతులు ప్రయాణ సౌకర్యం రోడ్డు సదుపాయం లేకుండా కష్టాల పాలవుతూ నష్టాలకు గురవుతున్నారు. బస్సు సౌకర్యం కూడా లేకుండా అనేకమంది కాలినడకన ఇతర గ్రామాలకు వస్తున్న పరిస్థితులు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. అభివృద్ధి ఆదరణ లేకుండా ముల్లగూడెం ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఉన్న మట్టి రోడ్డు కూడా పూర్తిగా గుంతలమయంతో ప్రయాణం అంటే ప్రాణ సంకటంగా రోడ్డు పరిస్థితి నెలకొంది. ఓట్ల కోసమే గ్రామాన్ని, ప్రజలను గుర్తు చేసుకుంటూ ఎన్నికల తర్వాత పక్కకు పెడుతున్నారని పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులను ప్రజాప్రతినిధులను నిలదీయకముందే నిరసన వ్యక్తం చేయక ముందే గ్రామానికి బీటీ రోడ్లను ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అందుకోసమే ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు : సర్పంచి జన్నపల్లి బాలరాజు రెడ్డి.: గ్రామ ప్రజలందరికీ ఏకైక కోరిక అయిన రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టి తమని కనుకరించాలని గ్రామ సర్పంచి జన్నపల్లి బాలరాజు రెడ్డి కోరారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు గ్రామస్తులంతా పార్టీలకతీతంగా ఐక్యంగా ఉండి అన్ని పార్టీల నాయకులతో కలసి సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రెండు వైపులా బీటీ రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టి న్యాయం చేయాలని సర్పంచి కోరారు. విద్యార్థులు వ్యాపారస్తులు రైతులు ఉద్యోగులు ప్రతి ఒక్కరు ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నారని ఆయన గుర్తు చేశారు

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి

తుర్కపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని సర్పంచ్ దొమ్మాట అనురాధ బాబు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారి ఇంటికి వెళ్లి ఇప్పటివరకు ప్రారంభించని వారి లబ్ధిదారులతో గ్రామపంచాయతీ కార్యాలయం నందు సమావేశం నిర్వహించి అట్టి ఇంటి నిర్మాణం చేసుకోవాలని అవగాహన కల్పించినట్లు తెలిపారు. అట్టి ఇండ్లను ఆస్ట్రానిక్ కన్సల్టేషన్ వారు ముందుకు వచ్చి ప్రభుత్వం ఇచ్చిన నియమ నిబంధనలను అనుసరించి ప్రభుత్వ రేటు ప్రకారము 400 స్క్వేర్ ఫీట్స్ ఇంటి నిర్మాణం పూర్తి చేస్తామని తెలియజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నరేష్, ఉపసర్పంచ్ బాల నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి ఒగ్గు మధు, వార్డు సభ్యులు, ఆస్ట్రానిక్ కన్సల్టేషన్ సభ్యులు లబ్ధిదారులు ,పాల్గొన్నారు

# పార్కింగ్ చేసిన దోజర్ మాయం

రాజాపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవా

రాజపేట లోని ఒక పెట్రోల్ బంకులో పార్కింగ్ చేసిన దోజర్ (ట్రాక్టర్) మాయమైన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చినది. రాజపేట మండలంలోని పాము కుంట గ్రామానికి చెందిన రఘుపతి దినకర్ అనే వ్యక్తి యొక్క ట్రాక్టర్( దోజర్) పెట్రోల్ బంకులో ఆదివారం రాత్రి పార్కింగ్ చేసి ఇంటికెళ్లాడు. తెల్లారి వచ్చి చూసే సరికి ట్రాక్టర్ మాయమైనది. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేస్తున్నారు. పక్కన గ్రామంలో సిసి కెమెరాలు చెక్ చేయగా ద్విచక్ర వాహనం మీద వచ్చిన వ్యక్తి అర్ధరాత్రి మూడు గంటల తర్వాత బైక్ ను దోజర్ కు కట్టి తీసుకువెళ్లిన దృశ్యాలు కనపడినట్లు బాధితుడు తెలిపారు. పెట్రోల్ బంకులో సిసి కెమెరాలు సాంకేతిక లోపం వలన ఆ రోజు రాత్రి డేటా మొత్తం ఫెయిల్ అయినది. సోమవారం తెల్లవారుజామున మూడు నుంచి ఐదు గంటల మధ్యలో గుర్తు తెలియని వ్యక్తి ట్రాక్టర్ తీసుకెళ్లినట్లు గుర్తించి దొంగను పట్టుకునే పనిలో పోలీసులు ఉన్నారు.

# పదవ తరగతిలో 100 ఉత్తీర్ణత సాధించాలి



తుర్కపల్లి ,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించాలని సర్పంచ్ తునికి లక్ష్మీరామిరెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థుల ప్రగతి నివేదికను పరిశీలించారు .ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి మద్యం అలవాట్లపై అవగాహన కల్పించారు. 10 వ తరగతి స్పెషల్ క్లాసులకు హాజరుకాని విద్యార్థులకు రేపటి నుండి తప్పకుండా హాజరు కావాలని అన్నారు, 100 ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల పనితీరుపై సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు .ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు గీత, ఉపాధ్యాయులు బిక్కం సాహెబ్, కచ్చి గళ్ళ మల్లయ్య, వసంత, వార్డు సభ్యులు మనె మహేష్ ,ఎయ్యముల కనకరాజు, నల్ల మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు

# బాలయ్య మృతి పట్ల సంతాపం

రాజాపేట ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ం బేగంపేట గ్రామంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఒరుగంటి బుర్రకథ బాలయ్య బుధవారం ఉదయం మరణించాడు. పార్టీనాయకులు చిగుర్ల లింగం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బాలయ్య కమ్యూనిస్టు పార్టీ పోరాటాలను కు ఆకర్షకులై పార్టీలో జిట్ట రామచంద్రారెడ్డి బద్దం నరసింహారెడ్డి చిగుర్ల మల్లయ్య వీరయ్య మూల బాలయ్య వీరితోపాటు మంగలి రాములు గొల్ల ఇస్తారు ఒరుగంటి బాలయ్య ల నాయకత్వంలో పోరాటంలో భాగస్వామ్యం అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో మూల పోచయ్య, మూల హరినాథ్ దేవి సత్తయ్య గుర్ర రాముల జిల్లా వెంకటయ్య జిల్లా బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# ఓటు హక్కు వినియోగించుకున్న రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్

ఆలేరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్ దంపతులు కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి, పారదర్శక పరిపాలన కోసం ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎన్నికల అధికారులు, సిబ్బంది ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించారని అభినందించారు. పట్టణ ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటింగ్‌లో పాల్గొనడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈసారు యాదగిరి గౌడ్, మాజీ సర్పంచ్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బీర్ల శంకర్, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, తదితరులు పాల్గొన్నారు.




# పొగ మంచు అదరహో ...

రాజాపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :



రాజాపేట మండలంలో బుధవారం ఉదయం 7 గంటల నుండి 8 మధ్యలో రాజాపేట లో పొగ మంచు కనువిందు చేసినది. వాతావరణంలో ఏర్పడే ఒక సహజ పరిస్థితి. రాత్రి వేళల్లో భూమి ఉపరితలం చల్లబడుతుండగా గాలిలో ఉన్న ఆవిరి చల్లబడుతూ నీటి బిందువులుగా మారుతుండడం, నీటి బిందువులు నేల దగ్గర గాలిలో తేలుతూ ఉండటం వల్ల దూరం స్పష్టంగా కనిపించక పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రహదారులపై దూరం స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరుగుతాయని ప్రయాణానికి ఆటంకం కలుగుతుందని వాహనదారులు తెలిపారు. వాహనాలు నెమ్మదిగా నడపాలని,ఫాగ్ లైట్లు ఉపయోగించాలని ఎస్సై లింగారెడ్డి, పోలీసులు సూచిస్తున్నారు.

# గాయని పబ్బోజు శోభారాణికి సత్కారం

రాజాపేట ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



రాజాపేట మండల కేంద్రానికి చెందిన టిఎంసి అధినేత, శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖ ర్ గాయని పబ్బోజు శోభారాణి ని అభినందించి జ్ఞాపికతో సత్కరించారు. తిరుమల బ్యాంక్ చైర్మన్ నంగునూరు చంద్రశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో బ్యాంకు వార్షికోత్సవ వేడుకల ఉత్సవాల్లో పప్పోజు శోభారాణి బృందం ప్రత్యేక భక్తి సంగీత విభావరి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ శోభారాణి ఎంతో చక్కగా భక్తి గీతాలు ఆలపించారని సంతోషం వ్యక్తం చేస్తూ ప్రశంసించారు. జ్ఞాపికను అందజేసి అభినందించారు. శోభారాణి కృతజ్ఞతలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు.

# మాజీ జెడ్పి చైర్మన్ బొందుగుల వర్ధంతి

రాజాపేట ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



బొందుగుల గ్రామంలో మంగళవారం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మాజీ మదర్ డైరీ ఆల్డా చైర్మన్ బొందుగుల నరసింహారెడ్డి 11వ వర్ధంతి కార్యక్రమ నిర్వహించారు. కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు అన్ని పార్టీల నాయకులు అభిమానులు జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొని బొందుగుల నర్సింహారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీలకతీతంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. అప్పులలో ఉన్న మదర్ డైరీ ని కోట్ల రూపాయల లాభాలకు తీసుకొచ్చి పార్టీ రైతులకు అనేక సేవలందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, మసిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీకాంత్, మర్ల సిద్ధి ఎల్లయ్య తదితరులున్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**తిరుమలగిరి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త.**

సూర్యాపేట జిల్లాలో జరుగుతున్న పురపాలక ఎన్నికల్లో భాగంగా బుధవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అక్షర హైస్కూల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ సరళిని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. మున్సిపల్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణం లో సజావుగా కొనసాగేందుకు అధికారులు పర్యవేక్షి స్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ హరిప్రసాద్,



మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, జోనల్ ఆఫీసర్ మహేష్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## దోమల నివారణకు రామన్నగూడెం సర్పంచ్ ప్రత్యేక చర్యలు

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 11(ప్రభాత వార్త):**

గ్రామంలో దోమల విజృంభణను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని రామన్నగూడెం సర్పంచ్ కర్నాటి వెంకన్న తెలిపారు. రామన్నగూడెం, కొత్తగూడెం, చాకలిగూడెం గ్రామాలలో బుధవారం ఫాగింగ్ మిషన్ సహాయంతో మిలాథిన్ మందు పిచికారీ చేయగా, మురుగునీటి కాలువల్లో కూడా దోమల నివారణ మందు స్ప్రే చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం మరింత కఠిన చర్యలు కొనసాగుతాయని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగంపల్లి రవిందర్,



పంచాయతీ కార్యదర్శి సుధాకర్, నాయకులు పొట్టెపాక సైదులు, రేఖల సైదులు, కర్నాటి మురళి, వార్డు సభ్యులు మద్రి లతీఫ్, తవిటి సైదులు, శారద నాగరాజు, ముఢావత్ తనేష్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**తిరుమలగిరి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ బుధవారం తిరుమలగిరిలో ప్రశాంతంగా ముగిసింది ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగిన పోలింగ్లో ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదు ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డులలో ఒక వార్డులో రెండు పోలి కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల ఓటర్లకు ఎలాంటి క్యూ లైన్ లో నిలబడకుండా నే ఓటు హక్కును వినియోగించుకున్నారు పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పరిశీలించారు. వికలాంగులు వృద్ధులు ఓటు వేయడానికి వీల్ చైర్లు అందుబాటులో వీల్చలల్లో తీసుకెళ్లి ఓటు హక్కును వేయించి ఓటును వినియోగించుకునేలా చేశారు వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఓటర్లకు ఆరోగ్య రీత్యా ఇబ్బందులు రాకుండా ముందస్తుగా అక్కడ వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచి వైద్య సేవలు అందించారు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేసి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు మొబైల్ ఫోన్లు పోలింగ్ కేంద్రాలకు అనుమతించలేదు మొత్తం తిరుమలగిరి మున్సిపాలిటీలో పోలింగ్ శాతం 88.36!! గా నమోదయింది మొత్తం



ఓటర్లు 15455 కాగా 13656 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు వీరులో పురుషులు 6760 మంది మహిళలు 6896 మంది ఉన్నారు

**.ప్రతిష్టంగా పోలీసు బందోబస్తు**

ఓటింగ్ ప్రశాంతంగా జరగడానికి పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు అందువల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘాలకు తావు లేకుండా చేశారు ఎన్నికల సరళిని డీఎస్పీ నరసింహ చారి జిల్లా సహాయ ఎన్నికల అధికారి రామచంద్రరావు నాగారం సిఐ నాగేశ్వరరావు తిరుమలగిరి తాసిల్దార్ హరిప్రసాద్ లు దగ్గరుండి పర్యవేక్షి ంచారు.

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**నూతనకల్..ఫిబ్రవరి 11 ప్రభాతవార్త.**



.. గ్రామంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ తెలిపారు. బుధవారం రాత్రి గ్రామంలో దోమల నివారణ మందులను పిచికారి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తమ ఇంటి పరిసరాలలో నీరును నిల్వ ఉంచకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి వార్డు సభ్యులు ఉప్పుల వీరయాదవ్ దానబోయిన మంగమ్మ గోవర్ధన్ శ్రీకాంత్ దేవేందర్ మధు కారోబార్ నకిరేకంటి శంభయ్య గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల సరళని పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు

**తిరుమలగిరి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త.**



రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు సువర్ణ పాండ దాస్ తిరుమలగిరి మున్సిపాలిటి పరిధిలోని జడ్పీ హెచ్ఎస్ తిరుమలగిరి లోని 2,5,6,21,22,23,24,27!! 28, అక్షర హైస్కూల్ నందు గల 13,14 పోలింగ్ స్టేషన్ లను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించి తగు సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రావు, మాస్టర్ ట్రైనర్ అశోక్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 50వ సారి రక్తదానం చేసి ఆదర్శప్రాయుడైన సిఐ నాగమల్లు

**నూతనకల్.. ఫిబ్రవరి 11 ప్రభాతవార్త.**



.ప్రజాసేవలో ముందుండే పోలీసు అధికారులు సమాజానికి మార్గదర్శకులు అవుతుంటారు. అలాంటి అరుదైన ఉదాహరణగా నిలిచారు సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ) నాగమల్లు. ఆయన 50వ సారి రక్తదానం చేసి మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు.సమాజంలో రక్తదానంపై అవగాహన పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్న సిఐ నాగమల్లు, తన సేవా భావంతో ఇప్పటికే అనేక మందికి ప్రాణదాతగా మారారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన రోగులకు సకాలంలో సహాయం అందేలా ఆయన తరచూ రక్తదానం చేస్తూ ఇతరులను కూడా ప్రోత్సహిస్తున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, "రక్తదానం చేయడం వల్ల ప్రాణాలు కాపాడవచ్చు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి," అని పిలుపునిచ్చారు. ఆయన సేవాభావాన్ని స్థానిక ప్రజలు, సహచరులు అభినందించారు.సిఐ నాగమల్లు చేసిన ఈ గొప్ప కార్యం యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. సమాజంలో మరింత మంది రక్తదానానికి ముందుకు రావాలని పలువురు ఆకాంక్షి ంచారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌తో ఆర్థిక భరోసా

**మోతె, ఫిబ్రవరి 11 ప్రభాత వార్త.**



.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా కుటుంబాలకు ఆర్థిక భద్రత కలుగుతుందని సంస్థ డీజీఎం సతీష్ కుమార్, డీఎం భరత్ కుమార్, డోర్నకల్ బ్రాంచ్ మేనేజర్ నాగరాజు తెలిపారు.మోతె మండలంలోని సర్వారం గ్రామానికి చెందిన కుదురుపాక వీరయ్య గత సంవత్సరం సెప్టెంబర్ 3న అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుడు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో రూ.16,352 ప్రీమియంతో పాలసీ తీసుకోగా, పాలసీ ప్రారంభమైన కేవలం 85 రోజుల్లోనే ఆయన మృతి చెందారు.ఈ పాలసీ నామినీగా ఉన్న ఆయన భార్య కుదురుపాక లింగమ్మకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా పథకం కింద రూ.2,41,921 చెక్కును సంస్థ ప్రతినిధులు అందజేశారు.ఈ సందర్భంగా డీజీఎం సతీష్ కుమార్ మాట్లాడుతూ, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవడం ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా లభించిందని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ కుటుంబ భవిష్యత్తు కోసం లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలని సూచించారు. నేటి సమాజంలో అనేక ప్రమాదాలు పొంచి ఉన్నాయని, జీవితానికి ఎలాంటి గ్యారంటీ లేదని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి కుటుంబ సభ్యుడికి బీమా అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీవో అంగోతు రమేష్, ఎస్ఓ లకుపతి, మాజీ సర్పంచ్ గురు కృష్ణ, బీడీఈ నవీన్ కుమార్, ఎస్ఓలు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే

**తిరుమలగిరి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త.**



మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో తిరుమలగిరి పట్టణంలోని అక్షర స్కూల్ పోలింగ్ కేంద్రంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ ఆయన సతీమణితో వచ్చి మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. తిరుమలగిరి మోత్కూర్ మున్సిపాలిటీలో టిఆర్ఎస్ జండా ఎగరవేస్తుందని ఆయన చెప్పారు ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## పోలింగ్ ఏజెంట్ల పై కాంగ్రెస్ అభ్యర్థి దాడి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మున్సిపాలిటీకి బుధవారం జరిగిన ఎన్నికల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసినప్పటికి 6, 20 వ వార్డుల్లో బీ ఆర్ ఎస్ నాయకులు దొంగ ఓట్లు నమోదు చేస్తున్నట్లు ఆరోపించారు. పోలింగ్ సమయం ముగిసిన అనంతరం 20 వ వార్డు బీ ఆర్ ఎస్ నాయకులు అశోక్ దొంగ ఓట్లు నమోదు చేస్తున్నారని ఆరోపించగా కాంగ్రెస్ కార్యకర్తలు విబేధించగా తోపు లాట జరిగి అశోక్ చొక్కా చిరిగి స్వల్ప గాయాలు అయ్యాయి. కాగా పట్టణం లోని బంగారు గడ్డ 29 వ వార్డులో పోలింగ్ ముగిసిన అనంతరం బీ ఆర్ ఎస్ సీపీఎం ఏజెంట్లుగా పోలింగ్ ఏజెంట్లు గా ఉన్న మస్తాన్, జమీన్, బడే మియాల పై కాంగ్రెస్ అభ్యర్థి జావీద్ దాడి చేశారు. బాధితులను ఏరియా ఆసుపత్రికి తరలించగా మరో సారి ఉద్రిక్తలు చోటు చేసుకోగా డీ ఎస్పీ రాజశేఖర్ రాజు జావీద్ అతని అనుచరులపై లాఠీ ఛార్జి చేసి చెదరగొట్టారు. గాయాలపాలైన ఇద్దరినీ మెరుగైన చికిత్స కోసం నల్గొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సీపీఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగా రెడ్డి, బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ లు ఏరియా ఆసుపత్రికి చేరుకొని కార్యకర్తలను పరామర్శించి అధికారపార్టీ నాయకుల దౌర్జన్య కాండను ఎదిరించారు. ఈ క్రమంలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు వారి పై కర్రలు రాళ్ళు విసిరారు.



## ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

**ఆలేరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బుధవారం ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల్లో పోలింగ్ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. మొత్తం 13,632 మంది ఓటర్లకు గాను, పురుషులు 6671, మహిళలు 6960,అధిక సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పోలీస్ భద్రత మధ్య ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటునువినియోగించుకున్నారు. మహిళలు, వృద్ధులు కూడా ఉత్సాహంగా పాల్గొనడం ప్రత్యేకంగా కనిపించింది.ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల



సిబ్బంది సమన్వయంతో పనిచేశారు. సాయంత్రం పోలింగ్ సమయం ముగిసిన తర్వాత బ్యాలెట్ పెట్టెలను భద్రంగా స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో మాజి సర్పంచ్ జంపాల దశరథ, వట్టిపల్లి మొగలి మల్లయ్య, కుండే సంపత్,పిలిఫ్,కుళ్ళ వెంకటేష్, దొంతుల ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

**తుర్కపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాత వార్త**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో కొలువైన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారంతో ముగిశాయి ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తుర్కపల్లి 8వ వార్డు సభ్యురాలు తరుణి సుమని శ్రీహరి, బిజెపి నాయకుడు గోగీకర్ శ్రీను కుటుంబ సమేతంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గుండెబోయిన సాయి యాదవ్, మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, గుండెబోయిన బాలకృష్ణ, పూజారి



శిగమూగే మల్లయ్య ,గుడి పంతులు బ్రహ్మయ్య, మల్లికార్జున స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు బాలు యాదవ్, గుండెబోయిన మల్లేశం ,ఐలేష్, శివలింగం , డాక్టర్ బాలయ్య, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

పట్టణంలోని 29వ వార్డులో పోలింగ్ ఏజెంట్ల పై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను కఠినంగా శిక్షి ంచాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, ఎమ్మెల్సీ ఎం సీ కోటి రెడ్డి లు డిమాండ్ చేశారు. ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు మస్తాన్, జమీన్ లను వారు పరామర్శించారు. అనంతరం బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీపీఎం, బీ ఆర్ ఎస్ పార్టీల ఉమ్మడి అభ్యర్థి దబికార్ మల్లేష్ తరఫున పోలింగ్ ఏజెంట్లుగా ఉన్న ఇద్దరిపై మాజీ కౌన్సిలర్ జావీద్ దాడి చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ తో పాటు తుమ్మల పణి కుమార్ లను అడ్డుకొని వారి పై దాడికి యత్నించిన నిందితులపై పోలీసులు కఠిన



చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని పదేండ్ల తమ పాలనలో ఎన్నడూ ఇలాంటి దౌర్జన్యం చేయలేదని, భవిష్యత్లో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా స్థానిక ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్, పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తిప్పన విజయసింహా రెడ్డి, జూలకంటి రంగారెడ్డి,బీ ఆర్ ఎస్ నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన మున్సిపాలిటీ ఎన్నికలు

**సూర్యాపేట జిల్లా కేంద్రంలో 79.90 శాతం పోలింగ్ నమోదు**

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలలో మున్సిపల్ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి 48 వార్డులలో మొత్తం 79.90 పోలింగ్ నమోదు అయింది.పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించారు.5 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వారికి ఓటు హక్కును వినియోగించుకునే సదుపాయం కల్పించారు.ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటింగ్ లో పాల్గొన్నారు. అన్ని పార్టీల నాయకులు అన్ని వర్గాల వారు ఓటింగ్లో పాల్గొన్నారు. 13వ తారీకు ఓట్ల లెక్కింపు ఉండగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె.నరసింహా ఎన్నికల ప్రక్రియను పరిశీలించేందుకు వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.



## చౌటుప్పల్ వార్త



## శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయానికి ఆర్థిక సహాయం అందజేసిన పోతిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్

**ఆత్మకూర్ యం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**



గ్రామంలో నెలకొన్నటువంటి శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగా హైమాస్ట్ లైట్ లు ఏర్పాటు చేయుటకు పోతిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్ 50,000 ఆర్థిక సహాయం అందజేశారు.....ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బూరుగు వెంకటేశం గౌడ్, మాజీ సర్పంచ్ మల్లెల పర్వతాలు, గ్రామ పెద్దలు కొత్త మోహన్ రెడ్డి, సుధ గాని లింగయ్య గౌడ్, దుంప పరుశరాములు, బండారి బాలమల్లు తదితరులు పాల్గొన్నారు

## హాలియాలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపాలిటీ ఎన్నికలు

**ఓటు ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే భగత్,**

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11:**



హాలియా మున్సిపాలిటీకి బుధవారం నిర్వహించిన ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి. మున్సిపాలిటీలో 85.64!! పోలింగ్ నమోదు అయింది. 11,696 మంది ఓటర్లకు గాను 10,033 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 11వ వార్డులో అత్యధికంగా 91.17!! పోలింగ్ నమోదు కాక అత్యల్పంగా 8 వ వార్డులో 80.77!! పోలింగ్ నమోదు అయింది. హాలియా మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను ఒక వార్డు ఏకగ్రీవం కాగా 11 వార్డులకు 22 పోలింగ్ స్టేషన్లో వేర్వేరు ప్రాంతాల్లో ఆయా ఓటర్ల వార్డులకు దగ్గరగా ఉన్న కేంద్రాలను ఎంపిక చేసి పోలింగ్ నిర్వహించడంతో ఓటర్లు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎక్కువ సమయం వేచి ఉండకుండా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్ల సౌకర్యార్థం ఆటోలను కూడా ఏర్పాటు చేశారు. కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి, స్వతంత్రులు ఎవరికి వారు పోలింగ్ కేంద్రాలకు సమీపంలో టెంట్లు ఏర్పాటు చేసుకొని ఓటర్లను మరో మారు మాకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నిర్మల స్కూల్లో ఏర్పాటు చేసిన ఐదవ వార్డు పోలింగ్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏ మున్సిపాలిటీ ఎన్నికల్లో గత ఎన్నికలకు భిన్నంగా భారీ ఎత్తున ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు వారి శక్తి మేరకు ఖర్చు చేశారు. ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆయా పోలింగ్ కేంద్రాల నుంచి హాలియాలోని క్యాంపు కార్యాలయం నుండి ఆరా తీశారు. ఆయా పోటీ చేసిన అభ్యర్థులు ఓటర్లు ఫలితాలపై ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారు.. హాలియా మున్సిపల్ లో వార్డుల వారీగా పోలింగ్ నమోదు ఇలాఒకటో వార్డులో 990 మందికి 874 మంది, 2వ రెండో వార్డులో 1110 మందికి 951 మంది, మూడో వార్డులో 1052 మందికి 847 మంది, నాలుగో వార్డులో 1041 మందికి 902, ఐదో వార్డులో 10 14 మందికి 853, ఆరో వార్డులో 1078 మందికి 916, ఏడో వార్డులో 1089 మందికి 930, 8వ వార్డులో 1003 మందికి 810, 9 వార్డులో 1100 మందికి 963, 11 వార్డులో 1077 మందికి 982, 12 వార్డులో 1142 మందికి 1005 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ములుగు మున్సిపల్ ఎన్నికలు

**బ్యాలెట్ బాక్సులకు కట్టుదిట్టమైన భద్రత.**
**స్ట్రాంగ్ రూమ్‌ను స్వయంగా తనిఖీ చేసిన**
**ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ సూప రింటెండెంట్ సుధీర్ రామనాథ్ కేకన్ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.ఎస్పీ స్వయంగా ములుగు



పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ప్రతి కేంద్రంలో అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి, ఓటర్లు భయబ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఓటింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించేందుకు రూట్ మొబైల్ పార్టీలు, ఆర్మ్డ్ ఎస్కార్ట్ బలగాలను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రత కల్పించారు.స్ట్రాంగ్ రూమ్ ప్రాంగణంలో కీలక ప్రాంతాల్లో సాయుధ గార్డులు, రూఫ్‌టాప్ ఆర్మ్డ్ పార్టీలు నియమించి ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు 24 గంటల పహారా ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ సమగ్ర భద్రతా చర్యల ఫలితంగా ములుగు మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా, శాంతియుత వాతావరణంలో ముగిశాయి.

# దేవా సంఘం క్యాలెండర్ల ఆవిష్కరణ

**క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న డీఈఓ సిద్ధార్థ రెడ్డి.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా దేవా (డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ - దీతినిజూతి) గ్రూపు సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర వాల్ క్యాలెండర్, స్టిక్కర్ క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమంకి జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బుధవారం వారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆహ్వానం మేరకు విచ్చేసిన డీఈఓకు కృతజ్ఞతలు తెలిపారు. వికలాంగ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం జారీ చేసిన జీఓల ద్వారా లభించాల్సిన రాయితీలు ఆలస్యం కాకుండా సమయానికి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ములుగు జిల్లాలో సంఘం రెండో సంవత్సరంలోకి అడుగుపెట్టిన నేపథ్యంలో ప్రతి సభ్యుడు సభ్యత్వ నమోదు చేసుకుని సంఘ బలోపేతానికి



సహకరించాలని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకప్పు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో దేవా గ్రూపు సంఘం జీఓ నెం.34 సాధించడం గర్వకారణమని పేర్కొంటూ రాష్ట్ర, జిల్లా కార్యవర్గాలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమున, వేలేటి వెంకటేశ్వర్లు, వెంకట్ నరేష్, రఘు, పఠాన్, అస్మా బేగం, బానోతు శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తల అంకితభావం అభినందనీయం

**కాకులమర్రి.లక్ష్మీనరసింహారావు,**
**బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు.**





**ములుగు ప్రభాత వార్త,** ములుగు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో పార్టీ విజయం కోసం కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు, పోలింగ్ ఏజెంట్లకు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు కృతజ్ఞతలు తెలిపారు. ఎండను సైతం లెక్కచేయకుండా, కుటుంబాలను పక్కన పెట్టి పార్టీ కోసం పని చేసిన వారి అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ జెండాను భుజాన వేసుకుని ఇంటింటికీ తిరిగి ఓటర్లను చైతన్యపరిచిన విధానం ప్రశంసనీయం అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన ఏజెంట్ల సేవలను ప్రత్యేకంగా గుర్తు చేశారు. కార్యకర్తలు చిందించిన ప్రతి చెమట చుక్క ములుగు పట్టణ అభివృద్ధికి పునాదిగా మారుతుందని చెప్పారు. నాయకులు మారినా పార్టీని కంటికి రెప్పలా కాపాడేది కార్య కర్తలేనని, వారి ప్రేమాభిమానాలే పార్టీకి బలమని లక్ష్మీనరసింహారావు అన్నారు. అభ్యర్థుల గెలుపు కోసం రాత్రింబవళ్లు శ్రమించిన ప్రతి ఒక్కరికీ తాను రుణపడి ఉంటానని తెలిపారు.రానున్న విజయం కార్యకర్తల శ్రమకే అంకితమని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు.

# సూర్య తండాలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరము

**జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ.**

**గీసుగొండ ఫిబ్రవరి II ప్రభాతవార్త .** సుగ్నొడ మండలం లోని సూర్యతండ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఖీఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంను స్థానిక సర్పంచ్ : బానోత్ రాఘవేంద్ర ప్రారంబించారు, ఈ శిబిరానికి ముఖ్య అతిధులుగా జిల్లా పశువైద్య , పశుసంవర్ధక శాఖ అధికారి డా.మజ్జి బాలకృష్ణ హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమం తప్పకుండా తమ పశువులకు టీకాలు వేయించు కోవాలని అన్నారు . అలాగే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే విధంగా సెక్స్ సార్టెడ్ సెమెన్ అందు బాటులో ఉంది ఈ సదుపాయాలను రైతులు వినియోగించు కోవాలన్నారు. ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలని సూచించారు. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకం లో రైతులు పశువుల పాకలు నిర్మించుకోవాలని సూచించారు .జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వాహణాధికారి డాక్టర్ సంపత్ రావు హాజరై ఎదకు వచ్చిన ప్రతిపశువుకు మేలు జాతి వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయించు కోవాలన్నారు. స్థానిక పశువైద్యాధికారి డాక్టర్



. గైనీ శ్రీనివాస్ కొమ్మాల , డాక్టర్.శ్రీకాంత్ రెడ్డి గీసుగ్నొడ, డాక్టర్, పి.కిరణ్ కుమార్ పి వి సి ఖిలా వరంగల్, గార్లు పశువులకు వైద్య పరీక్షలు చేశారు,ఈ శిబిరంలో 64 పశువులు రాగా 21ఎదకు రాని 26దూడలకు నట్టల నివారణ మందులు 3 గర్భకోశ వ్యాధులు 8 చూడినిర్ధారణ 6 పశువులకు సాధారణ చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంనకు పశుగనాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ . యం డి జహంగీర్, ఉప సర్పంచ్ ఆంగోత్ రాధా, గోపాలమిత్రులు,లీడీ ఇస్మాయిల్ , లీడీ.అక్బర్, చందు, గ్రామ వార్డ్ మెంబర్లు,రైతు సోదరులు హాజరైనారు .

# ములుగు మున్సిపాలిటీలో పోలింగ్ శాతం 80.41

**ములుగు ప్రభాత వార్త**

ములుగు కొత్త మున్సిపాల్టీ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. 20 పోలింగ్ స్టేషన్లలో మొత్తం 80.41 శాతం పోలింగ్ నమోదైంది. 20 వార్డులలో మొత్తం 13,963 ఓటర్లలో 11,227 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 5,878 మంది మహిళల ఓటర్లు, 5,349 పురుష ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు.

# ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మహాశక్తి

**కలెక్టర్ దివాకర టి.ఎస్.**
**వార్డు-14 పోలింగ్ కేంద్రంలో ఓటు వినియోగం.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు కొత్త మున్సిపాలిటీలోని వార్డు నెంబర్ 14 పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు చేరుకుని నిర్భయంగా ఓటు వేసి స్థానిక సుపరిపాలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. దివ్యాంగులు, వృద్ధుల కోసం ర్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు వీల్‌చైర్లు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.ఎన్నికల సంఘం గుర్తించిన 18 గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకదాన్ని పోలింగ్ సిబ్బందికి చూపించి ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

# వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు ప్రభాతవార్త:**



ములుగు కొత్త మున్సిపాలిటీ ఎన్నికల సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.ఎస్.దివాకర బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ములుగు జిల్లా మున్సిపాలిటీకి మొదటి సారిగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని పోలింగ్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సాధించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంపత్ రావు, ఈడిఎం దేవేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రేపు విద్యుత్ సరఫరా అంతరాయం

**ములుగు ప్రభాతవార్త:** రేపు అనగా తేది 12.02.2026 గురువారం రోజున విద్యుత్తు మరమ్మత్తులో జరుగుతున్నందున ములుగులోని పరిసర ప్రాంతాలైన పత్తిపల్లి రోడ్డు, మున్సిపల్ ఆఫీసు, రైస్ మిల్లు, హెచ్ పి పెట్రోల్ పంపు వంటి ప్రాంతాలలో ఉదయం 10గం. నుండి మధ్యహనం 2గం.వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును అని విధ్యుత్ అధికారి ఏఈ బి. రవి అన్నారు. కావున విద్యుత్ వినియోగ దారులు గమనించి అధికారులకు సహకరించాలని కోరారు.

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు




**పోలింగ్ కేంద్రాల సందర్శించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**చౌటుప్పల్, ఫిబ్రవరి 11 ప్రభాతవామ్తున్సిపల్**

రెండో సాధారణ ఎన్నికల్లో భాగంగా బుధవారం నిర్వహించిన చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా 17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతల ఉమామహేశ్వరి ఏకగ్రీవం అయ్యింది. మిగిలిన 19 వార్డులకు గాను బుధవారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను చోటు చేసుకోకుండా చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి అద్వర్యం లో సిఐ మన్మథ కుమార్, ఎస్సైలు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒకటవ వార్డులోని లింగారెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన పర్యావరణహిత పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వి. హనుమంతరావు, జాయింట్ డైరెక్టర్ మమతలు వేరువేరుగా సందర్శించారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎన్నికల నిర్వాణ కోసం ఏర్పాటుచేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లను పలకరిస్తూ ఏర్పాట్లపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. మహిళలు, వృద్ధులు, వికలాంగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయగా వాటిని పరిశీలించిన కలెక్టర్ ఎన్నికల సిబ్బందిని అభినందించారు.వార్డుల వారీగా పోలైన ఓట్ల వివరాలు... మున్సిపాలిటీలో 20 వార్డులకు గాను 19 వార్డులకు ఎన్నికలు నిర్వహించారు. ఇందులో 1వ వార్డు లో 1260 మంది ఓటర్లు ఉండగా 1195 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2వ వార్డులో 1274 మందికి 1226, 3వ వార్డులో 1314 మందికి 1261 మంది, 4వ వార్డులో 1162 మందికి 1065, 5వ వార్డులో 1262 మందికి 1201 మంది, 6వ వార్డులో 1275 మందికి 1210, 7వ వార్డులో 1324 మందికి 1232 8వ వార్డులో 1523



మందికి 1420 మంది, 9వ వార్డులో 1451 మందికి 1343, 10 వార్డులో 1150 మందికి 1084, 11వ వార్డులో 1433 మందికి 1273 మంది, 12వ వార్డులో 1377 మందికి 1231 మంది, 13వ వార్డులో 1454 మందికి 1341 మంది, 14వ వార్డులో 1655 మందికి 1519 మంది, 15వ వార్డులో 1185 మందికి 1130 మంది, 16వ వార్డులో 1441 మందికి 1272 మంది, 18వ వార్డులో 1453 మందికి 1250 మంది, 19వ వార్డులో 1398 మందికి 1239 మంది, 20వ వార్డులో 1410 మందికి 1221 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులకు గాను 251 మంది ఓటర్లు ఉండగా 23,713 మంది ఓటు హక్కును వినియోగించుకోగా సరాసరి 91.91 ఒక శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఓటింగ్ సరళని చౌటుప్పల్ ఆర్డీవో వెల్మ శేఖర్ రెడ్డి, తాసిల్దార్ వీరాబాయి, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డిలు పర్యవేక్షి ంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగించడంతో జిల్లా ఉన్నతాధికారులు ప్రశంసించారు

## ప్రజాస్వామ్య పండుగకు పచ్చని శోభ

**దివ్యాంగులు, వృద్ధులకు గౌరవ సత్కారం**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రజాస్వామ్య ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తూ ప్రశాంత వాతావరణంలో కొనసాగాయి. ఆరు మున్సిపాలిటీల పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఉదయం నుంచే బారులు తీరారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు పలు కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని నేరుగా పరిశీలించారు.

**పచ్చదనంతో పోలింగ్ కేంద్రాలు , ఓటర్లకు ఆహ్లాద వాతావరణం**

..పోచంపల్లి, చౌటుప్పల్ (లింగారెడ్డిగూడెం), భువనగిరి బీచ్ మహల్ జడ్పీహెచ్ఎస్, యాదగిరిగుట్ట (కొత్త గుండ్లపల్లి), ఆలేరు మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పూల తోరణాలు, పచ్చని మొక్కలు, కొబ్బరి ఆకులతో అలంకరణ, ప్లాస్టిక్ రహిత సామాగ్రి వినియోగం ద్వారా పర్యావరణ హిత సందేశాన్ని అందించారు.

**వృద్ధులకు గౌరవం , దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు.**



.పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు, వీల్‌చైర్లు, ప్రత్యేక క్యూలు, సహాయక సిబ్బంది ఏర్పాటు చేశారు. వయోవృద్ధులు, దివ్యాంగులను శాలువాలు కప్పి సన్మానించడం విశేషంగా నిలిచింది.మొట్టమొదటిసారి ఓటు హక్కు వినియోగించిన యువ ఓటర్లకు స్వాగత పత్రాలు అందజేశారు.

**వెబ్‌కాస్టింగ్‌పర్యవేక్షణ ,కట్టుదిట్టమైన భద్రత..**

సున్నిత, అతిసున్నిత కేంద్రాల్లో అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగింది. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై ప్రత్యక్ష మానిటరింగ్ నిర్వహించారు.ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు అప్రమత్తంగా పనిచేశాయి.గతానికి పోలిస్తే పోలింగ్ శాతం గణనీయంగా పెరిగింది.ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు పిలుపునిచ్చారు.పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని, ఓటర్లకు మర్యాదపూర్వక సేవలు అందించాలని ఆదేశించారు.జిల్లాలో ప్రజాస్వామ్య పండుగ వాతావరణం స్పష్టంగా కనిపిస్తుండగా, శాంతియుతంగా పోలింగ్ కొనసాగుతుండటం విశేషం.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులు, తహసీల్దార్లు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తిప్పర్తిలో అద్దంకి నార్కట్పల్లి రహదారిపై రైతులు రాస్తారోకో

**తిప్పర్తి ఫిబ్రవరి 11 ప్రభాత వార్త**



తిప్పర్తి మండల కేంద్రంలోని బుధవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది సాగుకు కీలకమైన యూరియా సకాలంలో అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు అద్దంకి నార్కపల్లి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. యాప్ తో తిప్పలు.. తీరని కొరత ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన యూరియా పంపిణీ యాప్ లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని దీనివల్ల తమకు సకాలంలో ఎరువులు అందడం లేదని రైతులు ఆరోపించారు. వరి నాట్లు వేసిన సమయంలో యూరియా వెయ్యడం అత్యవసరమని. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే పంటలు దెబ్బ తినే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. యాప్ లో గంటల తరబడి ప్రయత్నించిన ఫలితం ఉండడం లేదని. ఉన్నతాధికారులు స్పందించి పాత పద్ధతిలోనే యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులు మెరుపు ఆందోళనతో అద్దంకినార్కట్పల్లి రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో అన్నదాతలు ఆందోళన విరమించి రహదారి నుంచి పక్కకు తప్పుగా అనంతరం పోలీసులు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు..

# ప్రశాంతంగా ముగిసిన మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికలు

**మినహా పోలింగ్ ప్రశాంతం 77.44 శాతం పోలింగ్ .ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు**

**ఫిబ్రవరి 11, ప్రభాత వార్త: మిర్యాలగూడ**

మున్సిపాలిటీకి బుధవారం జరిగిన ఎన్నికలు చెదురు మదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 48 వార్డులలో 144 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 193మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఎన్నికలు పటిష్టంగా జరిగేందుకు 300 మంది పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. 830 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొనగా, ఉదయం 7 గంటల నుండి 5 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 93,202 మంది ఓటర్లుండగా 77.44 శాతం ఓటింగ్ నమోదు అయింది. నారాయణ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ పరిశీలించారు.వికలాంగులు వయో వృద్ధుల కొరకు ప్రత్యేకంగా వీల్ చైర్ లను ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ డీ ఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంచగా





చెదురు మదరు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మిర్యాలగూడ ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి పట్టణంలోని 15వ వార్డులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ 41 వార్డులో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా పట్టణంలోని 45 వార్డులో మిర్యాలగూడ మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.